నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

1

గురువారం 17 ఆగస్టు 2023

ఎమ్మెల్యే గొంగిడి సునీతకు సీఎం ఆశీస్సులు



నవ తెలంగాణ -ఆలేరుటౌన్

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు. బుధవారం ఆమె జన్మదిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆమె హైదరాబాదులో కలిసి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో సంతోష దాయకమని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

గ్రామపంచాయతీల వారిగా అనాథ పిల్లలను గుర్తించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

గ్రామ పంచాయతీల వారీగా అనాథ పిల్లల పిల్లలను గుర్తించి ఆయా వివరాలను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని మిర్యాలగూడ ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. బుధవారం మండల ప్రజా పరిషత్ మిర్యాలగుడ కార్యలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి మాట్లాడారు. తెలంగాణ క్రీడా ప్రాంగణములు ప్రతి గ్రామపంచాయతిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ హరితహారంలో నాటిన ప్రతి ఒక్క మొక్క బ్రతికించడం టీఏ, ఎఫ్ఏల బాధ్యతగా పనిచేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణ ప్రతి రోజు సరిగ్గా నిర్వహించాలని, తగు సూచనలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపీఓ వీరరెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు ఏపిఓ కళావతి, టీఏలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గోస తీరట్లే...

వారంతా సెకండ్ ఏఎన్ఎంలు.. ఒకటీ కాదు.. రెండు కాదు.. ఏకంగా పదహారేండ్లుగా వైద్య సేవలు అందిస్తూ వస్తున్నారు. ప్రపంచ గతిని తారుమారు చేసిన కరోనా మహమ్మారి సమయంలోనూ వెనుకంజ వేయకుండా ప్రాణాలకు తెగించి.. తమ సేవలందించారు. కరోనా మహమ్మారి విజృంభణను నియంత్రించి.. రాష్ట్ర ప్రభుత్వ పరువును అగ్రపథాన నిలబెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో నాడు దేవుళ్లంటూ కీర్తించి.. నేడు వారిని పక్కకు పెట్టే ప్రయత్నం చేస్తోంది. 16 ఏండ్లుగా సేవలు అందిస్తున్నా.. వారిని ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా కొత్తగా ఏఎన్ఎంల కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ వేయడం పెద్ద వివాదానికి దారితీసిందనే చెప్పాలి. తాజాగా సెకండ్ ఏఎన్ఎంలంతా తమ సర్వీసును రెగ్యులరైజ్ చేయాలంటూ సమ్మె బాట పట్టడం చర్చనీయాంశంగా మారింది. బుధవారం నుంచి సెకండ్ ఏఎన్ఎంలతా సమ్మెబాట పడుతున్నామని ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించారు.

- 16 ఏండ్లుగా సెకండ్ ఏఎన్ఎంల సేవలు
- సమ్మె బాటపట్టిన కరోనా వారియర్లు
- రెగ్యులర్ చేయాలంటూ డిమాండ్

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి:

తెలంగాణ వ్యాప్తంగా 4200 మంది సెకండ్ ఏఎన్ఎంలు వైద్యారోగ్యశాఖలో సేవలందిస్తూ వస్తున్నారు. ఒక్క నల్లగొండ జిల్లాలో 273 మంది సెకండ్ ఏఎన్ఎంలు 40 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 275 సబ్ సెంటర్లలో విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే గత నెల రాష్ట్ర ప్రభుత్వం 1520 ఏఎన్ఎం పోస్టుల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే ఇప్పటికే వైద్యారోగ్యశాఖలో గత 16 ఏండ్లుగా సేవలు అందిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు ఈ నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేస్తున్నారు. వాస్తవానికి 2008 సంవత్సరంలో నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్ఎం) కింద మెరిట్ ప్రాతిపదికన సెకండ్ ఏఎన్ఎంలను విధుల్లోకి తీసుకున్నారు.

వేతనం మూరేడు.. చాకిరీ బారేడు..

నిజానికి సెకండ్ ఏఎన్ఎంలను 2008 నుంచి వైద్యారోగ్యశాఖ పరిధిలోని ఫస్ట్ ఏఎన్ఎంలకు సహాయకులుగా ఉండేలా రూ.25,300 బేసిక్ పేతో విధుల్లోకి తీసుకున్నారు. కానీ సెకండ్ ఏఎన్ఎంలను ప్రతి పనికి వినియోగిస్తున్నారు. కరోనా సమయంలో వారి సేవలు లేకపోయి ఉంటే.. పరిస్థితి మరోలా ఉండేది. కరోనా వ్యాక్సినేషన్‌ను ఇంటింటికీ తిరిగి విజయవంతం చేయడంలో వారి పాత్రను ఎవ్వరూ కాదనలేదనేది అక్షర సత్యం. అలాంటి సెకండ్ ఏఎన్ఎంలను నిర్లక్ష్యంగా పక్కకు పెట్టడంతో వారంతా తీవ్ర మనోవేదనకు గురవుతున్నారనే చెప్పాలి.నిజానికి నల్లగొండ జిల్లాలో 40 పీహెచ్‌సీలు, 275 సబ్ సెంటర్లలో 100 మంది ఫస్ట్ ఏఎన్ఎంలు మాత్రమే ఉంటే.. 273 మంది సెకండ్ ఏఎన్ఎంలు ఉండడం గమనార్హం.

వేతనంలో భారీ వ్యత్యాసం..

ఫస్ట్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎంల మధ్య వేతనంలో భారీ వ్యత్యాసం ఉన్నా.. పని విషయంలో మాత్రం సెకండ్ ఏఎన్ఎంలపైనే అదనపు భారం పడుతోంది. 2008 నుంచి ఇప్పటివరకు ఒకే బేసిక్ పే రూ.25,300 నెట్ శాలరీతో సెకండ్ ఏఎన్ఎంలు బతుకు బండిని నెట్టుకొస్తున్నారు. కాగా ఫస్ట్ ఏఎన్ఎంలు మాత్రం గరిష్టంగా నెలకు రూ.లక్షకు పైగానే వేతనం డ్రా చేస్తుండడం గమనార్హం. సమాన పనికి సమాన వేతనం అందించాలని కార్మిక చట్టాలు చెబుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటిని కనీస పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే.. 50 ఏండ్లు దాటిన సెకండ్ ఏఎన్ఎంలకు సైతం రూ.25వేలకు మించి బేసిక్ పే అందకపోవడం కొసమెరుపు. ఉమ్మడి రాష్ట్రంలో సెకండ్ ఏఎన్ఎంల పరిస్థితి దయనీయంగా ఉండడంతో ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ వారంతా కొట్లాడారు. కానీ స్వరాష్ట్రం వచ్చాక.. కనీసం వారిని పట్టించుకోలేదు. ప్రత్యేక రాష్ట్రంలో పోరాటాలు చేయగా, నాలుగేండ్ల క్రితం వారికి కేవలం రూ.2వేల పీఎఫ్ కట్ చేసుకోవడం కాస్తంత ఊరట. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రతి స్కీమ్‌ను గడపగడపకూ చేర్చడంలో వారే కీలకం. కనీసం సెకండ్ ఏఎన్ఎంలకు యూనిఫామ్ సైతం ఇవ్వడం లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

16 ఏండ్లుగా వేదన పడుతున్నం..

- పద్మ, సెకండ్ ఏఎన్ఎం



16 ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో బతుకు బండిని నెట్టుకొస్తున్నం. ప్రభుత్వం ఏ స్కీమ్ తీసుకొచ్చినా ప్రతి గడపకు తీసుకెళ్తున్నం. కానీ ప్రభుత్వం మా గోస పట్టించుకోట్లేదు. ఖాళీ ఏఎన్ఎం పోస్టులను మాతో భర్తీ చేయాలి. మమ్మల్నీ రెగ్యులరైజ్ చేస్తదని 8 ఏండ్లుగా ఎదురుచూస్తున్నం. లేనిపక్షంలో ప్రభుత్వం దిగొచ్చేంతవరకు మా పోరాటం కొనసాగిస్తం.

రెగ్యులరైజ్ చేయాలి..

- రత్న, సెకండ్ ఏఎన్ఎం



తెలంగాణ వచ్చాక మా బతుకులేం మారలేదు. 16 ఏండ్లుగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గొడ్డు చాకిరీ చేస్తున్నం. సెకండ్ ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి. ఇప్పటికే ఏఎన్ఎంల భర్తీ కోసం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి. ఇప్పటికైనా మా సర్వీసును గుర్తించి ప్రభుత్వం మమ్మల్నీ రెగ్యులరైజ్ చేయాలి. లేకపోతే విధులను బహిష్కరిస్తం.



భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

- అధికారుల సమీక్ష సమావేశంలో

జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మార్పీ ప్రాజెక్ట్, డిండి ఎత్తిపోతల పథకం కింద నిర్మిస్తున్న రిజర్వాయర్లకు భూ సేకరణ, పునరావాస పనులు, ఎత్తిపోతల పథకాల పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం దేవరకొండ ఆర్‌డీఓ కార్యాలయంలో దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్‌తో కలిసి నియోజకవర్గ పరిధిలో ఏఎంఆర్‌పీ ప్రాజెక్ట్, డిండి ఎత్తిపోతల పథకం కింద భూ సేకరణ, అర్ అండ్ అర్, పొడు భూములపై ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. భూ సేకరణ వేగవంతం చేయాలని, భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లింపు చేయాలని, అర్ అండ్ అర్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏఎంఆర్‌పీ, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ కింద పెండ్లిపాకల, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులపై కలెక్టర్ సమీక్షించారు. పెండ్లి పాకల రిజర్వాయర్ ముంపు గ్రామాలు గుడి తండా, హర్ష తండా, పత్య తండా, కారోబార్ తండా భూములు,ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లింపు చేయాలని, గుడి తండా కొండ మల్లేపల్లి మండలం చిన్న అడిశర్ల పల్లి గ్రామం అర్‌అండ్‌అర్ కింద లే అవుట్ పనులు మొదలు పెట్టాలని, అర్ అండ్ అర్ సేకరించిన రైతులకు నష్ట పరిహారం చెల్లింపు క్లియర్ చేస్తానని తెలిపారు. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నక్కల గండి నిర్వాసితులకు చింతపల్లి మండలం నాసర్లపల్లిలో అర్ అండ్ అర్ కింద లేఅవుట్ చేసి పనులు మొదలు పెట్టాలన్నారు. డిండి ఎత్తిపోతల పథకం కింద నిర్మాణంలో ఉన్న సింగ రాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, క్రిష్ణ రాయిని పల్లి రిజర్వాయర్‌లు నిర్వాసితులకు నష్ట పరిహారం, అర్ అండ్ అర్ పనులపై సమీక్షించి సూచనలు చేశారు. క్రిష్ణ రాయినిపల్లి భూ నిర్వాసితులకు చింతపల్లి అర్‌అండ్‌అర్ లే అవుట్ చేసి సౌకర్యాలు కల్పించాలన్నారు. కంభాలపల్లి, పోగిల్ల, ఏకేబీఆర్,పెద్దగట్టు, అంబా భవాని ఎత్తి పోతల పథకాల పనులపై అధికారులతో సమీక్షించారు. పనుల్లో వేగం పెంచాలని, పోగిళ్ళ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించాలని, పెద్దగట్టు ఎత్తిపోతల పథకంలో భూ సమస్యపై అటవీ, రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మిగతా పథకాలు పనులు జరుగుతున్నట్లు అధికారులు వివరించారు. దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నియోజక వర్గంలో సాగు నీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్‌లు ఎక్కువగా ఉన్నాయని, భూ సేకరణ, అర్‌అండ్‌అర్ సమస్యలు ఉన్నట్లు తెలిపారు. పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపుకు గురయ్యే గుడితండా అర్‌అండ్‌అర్ పనులు గురించి వివరించారు. నక్కల గండితండా భూ సేకరణ జరిగి నష్ట పరిహారం ప్రభుత్వం నుండి రావాల్సి ఉందని తెలిపారు. చందంపేట, నేరేడు గొమ్ము, పీఏ. పల్లి మండలంలో ధరణి సమస్యలు ఉన్నాయని క్లియర్ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్‌ను పెద్ద ఎత్తున గిరిజన రైతులు కలిసి పోడు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ కలెక్టర్ హరి సింగ్, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లీల, ఆర్‌డీఓ శ్రీ రాములు, గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఇరిగేషన్ ఈఈలు యాదవ్ కుమార్, శ్రీధర్‌రావు, జగన్మోహన్‌రెడ్డి, రెవెన్యూ, అటవీ, అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ ప్రత్యేక సంచికను అవిష్కరించిన డీసీసీబీచైర్మెన్ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు శాసన సభ్యురాలు ,రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నవతెలంగాణ దినపత్రిక తీసుకొచ్చిన ప్రత్యేక సంచికను బుధవారం డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. నవతెలంగాణ దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ మామిడాల అంజయ్య, నార్మల్ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, క్రికెట్ మాజీ డైరెక్టర్ మామిడాల నరసింహులు, పరదే సంతోష్ , భాను, స్వామి , నాయకులుపాల్గొన్నారు.

ఆచార్య కూరెళ్ల గ్రంథాలయానికి లక్ష విరాళం

నవతెలంగాణ -రామన్నపేట

ప్రముఖ సాహితీవేత్త, దాశరథి పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య మండలంలోని వెల్లంకి గ్రామంలో స్థాపించిన గ్రంథాలయానికి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ గవర్నర్ తిరునగరి రంగయ్య ఆర్థిక సౌజన్యంతో లక్ష రూపాయల విరాళాన్ని బుధవారం విఠలాచార్యకు క్లబ్ అధ్యక్షులు పడమటి జగన్మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ అసిస్టెంట్ గవర్నర్ శెట్టి బాలయ్య మాట్లాడుతూ ఇలాంటి గ్రామీణ ప్రాంతంలో ఇంత మంచి గ్రంథాలయం ఏర్పాటు చేసి నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



యువతకు ఉపాధి కల్పించడంలో విఫలం

- ఆనగంటి వెంకటేష్ డీవైఎఫ్ఐ రాష్ట్ర

కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు.బుధవారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి ఇచ్చిన హామీని విస్మరించారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి కేవలం 89 వేల 966 ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ వేసిందన్నారు. ఇప్పటివరకు 20 సర్క్యులర్లు జారీ చేసిన ఉద్యోగ నియామకాలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మాటను మార్చి ఇప్పుడు మొండి చేయి చూపుతున్నాయన్నారు.ఇప్పటికైనా కేంద్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు.ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శులు నాగటి ఉపేందర్, ఉప్పలపల్లి బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం,రత్నం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు జలగండం

- అడుగంటిన భూగర్భ జలాలు
- ఆగిన బోర్లు...ఎండుతున్న పైర్లు
- 24 గంటల విద్యుత్ సరఫరాతో నీటి కొరత
- ఆందోళనలో అన్నదాత

నవతెలంగాణ-వేములపల్లి

కనికరం చూపని కాలం, కరుణించని వరుణుడుతో అన్నదాత వ్యవసాయం వ్యాయసాయంగా మారింది. వానంకాలం పంటపై ఎన్నో ఆశలతో ఉన్న రైతన్నకు నిరాశ మిగిలింది. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో మొదట్లో ఆశాజనకంగా వర్షాలు పడుతుండడంతో సాగుపై ఆశతో దుక్కులు దున్నుకొని నార్లు పోసుకోగా.. మరికొందరు వేల రూపాయలు వెచ్చించి డ్రం సీడర్, నేరుగా విత్తనాలు చల్లి, నాట్లు వేసి సాగు చేశారు. మొదట్లో మోటార్ల వాడకం లేకపోవడం వల్ల రైతుల బోర్ల నుండి సమృద్ధిగా నీరు రావడంతో రైతులు అధిక మొత్తంలో సాగు చేశారు. ప్రస్తుతం సాగు విస్తీర్ణం పెరిగి 24 గంటల విద్యుత్ వాడకంతో బోర్ల వాడకం పెరిగిపోయాయి. ఒకపక్క చెరువులో నీటి సామర్థ్యం తగ్గి..మరోపక్క సాగర్ నీటి విడుదలలేక ..వర్షాలు సరిగా కురవకపోవడంతో రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయి. మండలంలో మొత్తం సాగు విస్తీర్ణం 17వేల ఎకరాలు ఉండగా.. సుమారు 7,000 ఎకరాల్లో బోర్లు బావులు కింద రైతులు వరినాట్లు వేశారు. నీటి కొరత వల్ల మండలంలోని అన్నపురెడ్డిగూడెం, శెట్టిపాలెం, తిమ్మారెడ్డిగూడెం, బుగ్గబాయిగూడెం, మొల్కపట్నం, సల్కనూర్, రావులపెంట, మంగాపురం తదితర గ్రామాల్లో భూగర్భ జల మట్టం తగ్గిపోవడంతో బోర్లు ఎండిపోయి సాగుచేసిన సుమారు 1500 ఎకరాలపైర్లు, నారు మడ్లు ఎండిపోతున్నాయి. పాలకులు ఎన్నికల ధ్యాసలో పడి రైతులను విస్మరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం దృష్టి సారించి వానకాలం పంటకు రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని నీటి విడుదల చేసి చెరువులు నింపాలని, అదేవిధంగా 24 గంటలు సరఫరాని నియంత్రించి భూగర్భ జలం మట్టం పెరిగేలా సమయపాలన పట్టిక తయారు చేయాలని రైతులు కోరుతున్నారు.



సాగర్ నీటి విడుదల చేసి పంటలు కాపాడాలి

వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన (వేములపల్లి)

సాగర్ నీటి విడుదల చేసి చెరువులు నింపాలి. భూగర్భ జలమట్టం పెరిగేలా నీటి విడుదల చేయాలి. రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో ఎండిపోయిన పంటలను పరిశీలించి నష్టపరిహారం అందివ్వాలి. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు నష్టపోయారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

రెండు ఎకరాల పంట ఎండిపోయింది

వెంకటమ్మ (జైత్య తండా)

బోరులో భూగర్భ జల మట్టం తగ్గిపోవడంతో నీళ్లు పోయడం లేదు. 24 గంటల విద్యుత్ సరఫరా వల్ల అన్ని బోర్లకు సరిపడా నీరు అందడం లేదు. బాగా పోసే బోర్ల వల్ల సమీపంలో ఉన్న రైతుల బోర్లు ఎండిపోతున్నాయి. రూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన రెండు ఎకరాల పంట నిలువునా ఎండిపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలి.

గుట్టలో గంజాయి ముఠా అరెస్టు

- 8బాక్సుల గంజాయి లిక్విడ్ పేస్ట్ స్వాధీనం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



గంజాయి లిక్విడ్ పేస్ట్‌ను తరలిస్తున్న ముఠాను అరెస్టుచేసినట్టు సీఐ రమేశ్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. హైదరాబాదు నుండి రాయగిరి మీదుగా యాదగిరిగుట్టలో గంజాయి విక్రయిస్తున్నారని సమాచారంతో స్థానిక ఎస్సై రమేష్ తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా రాయగిరి రోడ్డు నుండి యాదగిరి గుట్ట వైపు వస్తున్న మూడు వాహనాలు పోలీసులను చూసి యూటర్న్ తీసుకున్నారు. వెంటనే సిబ్బందితో కలిసి వారిని సన్నిధి హోటల్ వద్ద పట్టుకొని విచారించారు.హైదరాబాద్ నుండి గంజాయిని గుట్టలో విక్రయించేందుకు తీసుకొస్తున్నామని విచారణలో తేలడంతో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.అరెస్ట్ అయిన వారిలో బోయిన్పల్లి చెందిన డాకురి యాదగిరి ,పైళ్ల శివ కిరణ్ రెడ్డి ,గోపగాని విశాల్ ,షాపుర్ కు చెందిన కర్నే పవన్ కర్నే తరుణ్ కర్నే చిట్టీలను ఉన్నారు. వారి వద్దనుండి 8 బాక్సుల గంజాయి లిక్విడ్ పెస్ట్ ను, 4 ఫోన్లను, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని రిమాండ్ చేసినట్టు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, Ganji Shravan Kumar, S/o. Late Ganji Shivaram, Age 37 years, Occ: Business, R/o. H.No.5-6-46, Teachers Colony, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District, this Public Notice is issued by informing the General Public that he is the owner and possessor ofthe Open Plot bearing No. 1/H/North Part in Sy.No.762/AA admeasuring an area of 114 sq yards, situated at Near Teachers' Colony, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District, within the limits of Bhongir Municipality in Municipal Ward No.5, Block No.6 (Vide LRS Permission Proceeding No.2256/LPS/ZO-I/GTKR/HMDA/2010 dated 09-06-2011 issued by the HMDA), having purchased the same from Jitta Bhaskar Reddy, S/o. Malla Reddy, R/o.H.No.5-6-28, Teachers Colony, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District, through Regd Sale Deed Doc No.2222/2022, dated 14-02-2022 of SRO -Bhongir and my client is in possession of the said property as owner, possessor and titleholder of the same.

As such this Notice is published calling upon the General Public submit their objections if anybody has got in respect of the above said transaction by showing their title documents if any in respect of the above said property within 3 days from the date of this Notice. That in case, if no objections are received within the said 3 days, it will be deemed that no third party has got right and interest over the above said property and transaction.

By
VALLAMDASU
VEKATAIAH GOUD
ADVOCATE
H.No.1-3-436/1/A,Banjarahills,
BHONGIR-508 116
YADADRI BHONGIR DISTRICT.
Cell: 9885489102
Date:14-08-2023.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT: CHOUTUPPAL YADADRI BHUVANAGIRI DISTRICT
OLD NO. O.S. NO. 282 OF 2016
NEW NO. O.S. NO. 309 OF 2021

Between:-
State Bank of India, Branch: Choutuppal,Represented by its Manager. ...Plaintiff.
AND
Jakkidi Venkat Reddy and an other ...Defendants.

To.
1. Jakkidi Venkat Reddy S/o Yella Reddy, Aged about:42 years, S.G.T. R/o Turpugudem village of Choutuppal Mandal, Yadadri Bhuvanagiri District.

COURT NOTICE

Please take notice that the above named plaintiff bank filed the above suit against you the above defendants No.1 for recovery of amount and the same is posted to 31.08.2023 at 10.30 A.M. for your appearance before the above said court in persons or through Advocate, falling which the matter will be heard and decided on merits of the case. Hence this notice.

// By Order of the Court //
P.YADAGIRI SWAMY
(ALIAS ASHOK KUMAR)
B.Com.,L.L.B.,Advocate,
Ramannapet (V &M)
Yadadri Bhongir Dist.
Cell:9866427194.
Dated:16.08.2023
Ramannapet.

IN THE COURT OF THE JUDGE, FAMILY COURT CUM III ADDL. DISTRICT JDUGE AT : NALGONDA.
G.W.O.P.NO.17 OF 2023

Between:
Gundlapally Kavitha ...Petitioner.
AND
To whom so ever it may concern. ...Respondent.

To,
To whom so ever it may concern. ...Respondent.

Take notice that the above name petitioner has filed the above G.W. O.P. to declare/appoint her as guardian of the persons and properties of minor wards namely Gundlapally Navanithaya D/o Late Jagan & Gundlapally Sirivalli and also accord permission to sell away open House plot No. 11, within Sy.No. 201, 205, 206,200, 201, 202, 205 & 206, inside res idential zone, measuring 280.00 Sq. yards-234.11 Sq. Mtrs situated at Shiva Sai Gardens, Yellareddy gudem village of Narketpally Mandal, Nalgonda District and bounded by North: 40.0" wide Road, South: Plot No.12, East: 30.0" wide Road and West: Other's land and Open House plot, within Sy.No. 204, measuring 432.00 Sq. yards= 361.20 Sq. Mtrs situated at Jangam reddygudem village of Thi pparthy Mandal, Nalgonda District and bounded by North: Land of Jukuri Lokanandham, South: Nal gonda to Thipparthy Road, East: Plot of Muntha Kondaiah and West: Others plot and it is posted to 05-09-2023.

Therefore, anybody has got any objection or interest may approach the Hon'ble court on the said date at 10-30 A.M., with authenticated documents. Otherwise, the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
MEREDDY NARSIMHA REDDY
ADVOCATE: NALGONDA.
MOBILE NO. 9440335130.



బామ్ సేఫ్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 10న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న బాంసేప్ పదో తెలంగాణ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను బుధవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ కన్వీనర్ మాలోత్ దశరథనాయక్ మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, నివారించాల్సిన బాధ్యత పాలక పక్షాలపై ఉందన్నారు. రాష్ట్ర మహాసభలకు ఉద్యోగ, ఉపాధ్యాయులు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోసిన్ అలీ, అంజయ్య, నీలకంఠనాయక్, శిరసాల శ్రీను, ఫారూఖ్, మాన్యనాయక్, సైదా నాయక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డును అందుకున్న ఎంపీడీఓ



నవతెలంగాణ-పెద్దవూర


నాగార్జున సాగర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దవూర ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఎంపీడీవోగా ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ కర్ణన్, శాసన మండలి ఛైర్మెన్ గుతా సుఖేందర్‌రెడ్డి, చంద్రల చేతుల మీదుగా ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం అవార్డును అందజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల మధ్యకు సకాలంలో తీసుకెళ్లడంతో పాటు మండలాన్ని జిల్లాలో అంతర్భాగంలో నిలిచినందుకు ఆయనకు అవార్డు దక్కాయి. ఎంపీడీఓకు అవార్డు దక్కడం పట్ల మండలంలోని వివిధ రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధులు, సహోద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

మా ఊరికి జర బస్సు నడపండి సారూ...!

- ప్రయాణికులు, విద్యార్థులు వేడుకోలు
- ఒక్క బస్సుతో సరిపెట్టుకుంటున్న వైనం
- ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

నవతెలంగాణ-చండూరు

చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామానికి గతంలో ఆర్టీసీ బస్సువిద్యార్థులకు , ప్రజలకు బస్సు సౌకర్యం ఉదయం పూట నల్లగొండ పోవడానికి అవకాశం ఉండేది. సాయంత్రంనేర్మట నుండి మాల్, హైదరాబాద్ పోవడానికిబస్సు సౌకర్యం ఉండేది.కానీ ఆర్టీసీ అధికారులు కలెక్షన్స్ సాకుతో ఆ బస్సును బంద్ చేశారు. కరోనా నేపథ్యంలో ఈ గ్రామానికి వచ్చే రెండు బస్సులు వచ్చేవి. కానీ మా గ్రామానికి ఉదయం పూట మాత్రమే చౌటుప్పల్ పోవడానికి బస్సు సౌకర్యం ఉంది. కానీ ఎక్కువ మంది నల్లగొండ జిల్లా కాబట్టి ఎక్కువగా నల్లగొండకు ఉదయం ఎక్కువగా ప్రయాణిస్తారు. నేర్మట గ్రామానికి బస్సు ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు నల్లగొండ డిపో అధికారులకు, వినతి పత్రాలు ఇచ్చిన రేపు మాపు అని కాలం గడుపుతున్నారు. విద్యార్థుల కోసం గతంలో రెండు నెలలపాటు బస్సు వేశారు. ఆర్టీసీకి నష్టం వస్తుందని సాకుతో, బస్సును నిలిపి వేశారు. ప్రయాణికులు, కాలేజీ విద్యార్థులు నెలల తరబడి బస్సు రాకపోవడంతో విద్యార్థులు ఆటోలలో బిక్కు బిక్కు మంటూ ప్రయాణిస్తున్నారు. ఏ రూట్లలో ఎక్కువగా బస్సులు నడుస్తున్నాయని విచారణ చేసి, లేని గ్రామాలకు బస్సులు వేసే బాధ్యత ఆర్టీసీ అధికారులకు ఉన్నప్పటికీ ఈ గ్రామానికి బస్సు వెయ్యకుండాకాలయాపన చేస్తున్నారని విద్యార్థులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క నల్లగొండ పోవడానికి కాలేజీ విద్యార్థులు, ప్రయాణికులు ఈ గ్రామానికి బస్సులు లేకపోవడంతో నానా తంటాలు పడుతున్నారు. ఏ దిక్కు లేని పరిస్థితిలో ఆటోలలో ప్రయాణం తప్పడం లేదు. ఇప్పటికైనా నల్లగొండ డిపో మేనేజర్ ఈ సమస్యను స్పందించి, ఈ గ్రామానికి చౌటుప్పల్ బస్సు తప్ప నల్లగొండకు, మాల్‌కు విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు, విద్యార్థులు, ప్రజలు వేడుకుంటున్నారు. లేనియెడల ఈ గ్రామానికి బస్సు నడవకపోతే రోడ్డు మీదికి వచ్చి, ఆందోళన చేపడతామని విద్యార్థులు, ప్రయాణికులు, యువకులు హెచ్చరిస్తున్నారు.





బస్సు సౌకర్యంకల్పించినట్టే కల్పించి, ఆ బస్సును బంద్ చేశారు.

జెర్రిపోతుల ధనంజయగౌడ్ (సీపీఐ(ఎం) చండూరు మండల సహాయ కార్యదర్శి)

గతంలో సాయంత్రం నేర్మట నుండి మాల్, హైదరాబాద్ పోవడానికి బస్సు సౌకర్యంకల్పించినట్టే కల్పించి,ఆ బస్సును బంద్ చేశారు. నల్లగొండకు ఉదయం, మాల్‌కు సాయంత్రం పోవడానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు నల్లగొండ డిపోకు పోయి, ఎన్నిసార్లు చెప్పిన రేపు మాపు అని కాలం గడుపుతున్నారు. తక్షణమే ఆర్టీసీ అధికారులు స్పందించి ఉదయం నల్లగొండ పోవడానికి, సాయంత్రం మా గ్రామం నుండి మాల్‌కు పోయే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాము.

అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- కలెక్టర్ కర్ణన్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో మౌలిక సౌకర్యాల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపాలిటీలలో సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణం, మొక్కల పెంపకం, సంపద వనాలు, ఎస్టిపి, వైకుంఠధామం, ధోబిఘాట్, బస్తీ దావకాన, సిటీ బ్యూటిషన్, స్వచ్ఛ సర్వేక్షన్, లైబ్రరీ సెస్, టాయిలెట్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మిగతా పెండింగ్ పనులను గ్రౌండ్ పూర్తి చేసి టెండర్లు పిలవాలన్నారు. ముఖ్యంగా సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ లు, వైకుంఠధామాలు ప్రారంభించడానికి పనులు త్వరగా పూర్తి చేసేందుకు తీసుకోవాలన్నారు. పార్కులలో లైటింగ్ అందంగా తీర్చిదిద్దాలన్నారు. సందర్శకులు ఎక్కువ మొత్తంలో వచ్చేలా వారం వారం ఈవెంట్స్ పెట్టాలన్నారు. అంతేగాక డాన్స్ ప్రోగ్రాలు నిర్వహించాలన్నారు. పార్కు బయట లోపల స్ట్రీట్ ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ హరితహారం టార్గెట్ పూర్తి చేయాలన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ప్రభుత్వ స్కూల్స్, కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేయాలన్నారు. డెంగ్యూ వస్తున్నందున మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఆరోగ్య నియమాలు స్థానిక బస్తీ దవాఖాన సిబ్బంది తో కలసి టీమ్ ల వారీగా పర్యటించాలని తెలిపారు. మునిసిపాలిటి వారు ఫాగింగ్ కచ్చితంగా చేయాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, ఏ మున్సిపాలిటీలో కూడా లైబ్రరీ సెస్ పెండింగ్లో ఉంచకూడదని , పెండింగ్ సెస్ వెంటనే చెల్లించాలన్నారు. ఇకనుండి ప్రతి నెల సెస్ చెల్లించాలని సూచించారు. సెస్ విషయంలో రాజకీయ జోక్యం ఉండకూడదు అని తెలిపారు. అన్ని మున్సిపాలిటీలలో పారిశుధ్యం చేపట్టి ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. సిబ్బంది కొరత ఉంటే తక్షణమే డైలీ వేజ్ పై నియమించుకోవాలని సూచించారు. బడ్జెట్ వివరాలు, టాక్స్ కలెక్షన్ మున్సిపాలిటీల వారిగా అడిగి తెలుసుకున్నారు. మళ్లీ 15 రోజుల తర్వాత ఏర్పాటు చేసే సమావేశానికి అన్ని అంశాలతో డాక్యుమెంటేషన్ చేసుకొని రావాలన్నారు. ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్లు తమ కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కు అందిన ప్రతిపాదనలు పంపాలన్నారు. మొక్కల విషయంలో ఫారెస్ట్ అధికారులతో ఇప్పటికే చర్చించినందున వారి వద్ద నుండి మొక్కలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు రమణాచారి, పూర్ణచందర్, బాలాజీ, వీరారెడ్డి, మోయిజ్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సర్దుబాటును రద్దు చేయాలని ధర్నా



నవతెలంగాణ-నాంపల్లి

ఉపాధ్యాయురాలు అక్రమ సర్దుబాటును రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నాంపల్లి మండల విద్యాధికారి కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నాంపల్లి మండలంలోని గట్లమల్లేపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలును వర్క్ అడ్జస్ట్మెంట్‌లో భాగంగా ప్రాథమిక పాఠశాల పసునూరుకు కేటాయించారు. కానీ ఆ ఉపాధ్యాయురాలు ఎలాంటి సమాచారం లేకుండా, ఎలాంటి ఉత్తర్వులు లేకుండా వేములపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి ఉత్తర్వులను లెక్కచేయకుండా అక్రమ డిప్యూటేషన్‌లో ఉన్న ఉపాధ్యాయురాలిని వెంటనే తిరిగి పాఠశాలకు రప్పించాలని లేనిచో ఉపాధ్యాయురాలి వేతనాన్ని నిలుపుదల చేసి క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందుకు సహకరించిన మండల విద్యాధికారి గురువారావుపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ, మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య, కొండమీది కృష్ణవేణి, సంఘ సభ్యులు మెహతాబ్ గని, రజియుద్దిన్, విజయభాస్కర్, నరేష్, విజయ భాస్కర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల సమ్మె ప్రారంభం

రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయండి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్రంలో పనిచేస్తున్న రెండోవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ కలక్టర్ కార్యలయం ముందు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను న్యాయ బద్దంగా ఆలోచించి పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి వీ.లెనిన్, 2 వ ఏఎన్ఎంల సంఘం జిల్లా నాయకులు రత్నకుమారి, బీ.నాగమణి, బీ. అరుణ, అండాలు, వసంత, బీ.అలివేలు, సులోచన, గీత, అరుణ సుప్రియ, వరలక్ష్మి, అనిత, రేణుక, భవాని, సంతోష తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు పైన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఆవిష్కరణ ఈనెల 27వ తేదీన ఆవిష్కరిస్తున్నట్లు విగ్రహ ఆవిష్కరణకు తప్పనిసరిగా రావాలని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల సమన్వయ మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్యగౌడ్ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌ను బుధవారం క్యాంప్ ఆఫీస్‌లో మర్యాదపూర్వ కలిసి సన్మానించారు. ఆయన వెంట గౌడ సంఘం జిల్లా సమన్వయ కమిటీ అధ్యక్షులు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ అనంతుల పెద్ద జంగయ్యగౌడ్, తక్కల్లపల్లి మాజీ ఎంపీటీసీ పందుల యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నూనె కోటి



నవతెలంగాణ-నకిరేకల్

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నకిరేకల్ మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన నూనె కోటి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జాతీయ కార్యదర్శి ఆరూరి వెంకటేశ్వర్లు, నూనెకోటికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూనె కోటి మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం చట్టసభలో రిజర్వేషన్ బీసీల జన గణన కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బైరు రవి కృష్ణ, యూత్ అధ్యక్షులు కనకాల శ్యాం, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, కేంద్ర కమిటీ విద్యార్థి సంఘం అధ్యక్షులు విక్రమ్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల తరగతుల బహిష్కరణ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రెగ్యులరైజేషన్ కోసం నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా, తెలంగాణ వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలతో పాటు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని కాంట్రాక్ట్ అధ్యాపకులు బుధవారం తరగతుల బహిష్కరణకు పిలుపునిచ్చారు. నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అధ్యాపకులు ర్యాలీగా బయలుదేరి విశ్వవిద్యాలయానికి చేరుకున్న అనంతరం తరగతులను బహిష్కరిస్తూ సహచర అధ్యాపకులను, విద్యార్థి సంఘాల మద్దతును కోరారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకుల న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం తగు రీతిలో స్పందించే వరకు వివిధ రూపాల్లో తమ నిరసనను తెలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరేందర్, రామచంద్రుడు, రమేష్, శివశంకర్, రాజేశ్వరి, మౌనిక, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ అపూర్వరావు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ అపూర్వరావు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో బుధవారం నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిపీటెడ్‌గా నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్టను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రినిరెడ్డి, అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే. ప్రసాదరావు, డీసీఆర్బీ డీఎస్పీ సైదా నాయక్, నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' అర్హులకు వర్తింపజేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-నిడమనూరు

గృహలక్ష్మి పథకం మంజూరులో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించి పూరిగుడిసె ఉండి అది కూడా లేని ఖాళీ స్థలం ఉన్న అద్దె ఇంట్లో నివసిస్తున్న అర్హులైన నిరుపేదలకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ అన్నారు. బుదవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ జోక్యం లేకుండా మొదటి విడతలో అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం మంజూరు చేసి పేదల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. రాజకీయ జోక్యంతో ఇష్టానుసారంగా గృహ లక్ష్మీ లబ్దిదారుల ఎంపిక చేస్తే అర్హులు నష్టపోయి ప్రభుత్వ లక్ష్యం నెరవేరదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు ఆకారపు నరేష్, వింజమూరి శివ, ముత్యాల కేశవులు, వింజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్‌ను అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ



హాలియా

నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లాలో జరుగుతున్న అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఆ సంఘం డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల, జిల్లా విద్యాధికారుల కన్నుసన్నల్లోనే లక్షలు చేతులు మారుతూ డిప్యూటెషన్‌లు జరుగుతున్నాయని, వాటిని ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అక్రమ డిప్యూటేషన్ బందు చేయాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడ డివిజన్‌లోని విద్యార్థులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు అవసరం ఉన్నప్పటికీ విద్యాధికారులు అవినీతికి అలవాటు పడి విద్యార్థులు చదువులను దృష్టిలో పెట్టుకోకుండా అక్రమ డిప్యూటేషన్ చేస్తున్నారన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డిప్యూటేషన్‌కు అవకాశం కల్పించిందని దీన్ని ఆసరా చేసుకొని అక్రమ డిప్యూటేషన్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి కోర్ర సైదా నాయక్, పట్టణ కార్యదర్శి మూడవత్ జగన్‌నాయక్, తరుణ్, రవి, కృష్ణ, రమేష్, రవిందర్, జగదీశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

హాలియా : హాలియా బీ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవనంలో నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపునరేష్ మాట్లాడారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, చందు, నవీన్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలను పరిష్కరించండి

నవతెలంగాణ-నకిరేకల్

పారిశుధ్య సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పాలెం గ్రామంలో పర్యటించి నెలకొని ఉన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి వసతులను పరిశీలించారు. పకృతి వనాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, వార్డ్ సభ్యులు శివ, గీతారాని, రామకృష్ణ, అంగన్వాడీ టీచర్స్ సునీత, మంగమ్మ, అశోక్‌రెడ్డి, శ్రీను, లింగారెడ్డి, నాగయ్య, గోవర్ధన్, సంతోష్, లెనిన్, నరేష్, ఉదయ్, శివ, రవి, సైదులు పాల్గొన్నారు.

జోరుగా అక్రమ డిప్యూటేషన్లు

- చేతులు మారుతున్న లక్షల రూపాయలు
- విద్యాధికారులదే పాత్ర
- పట్టించుకోని ఉన్నతాధికారులు



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

నల్లగొండ జిల్లాలో టీచర్ల అక్రమ డిప్యూటేషన్లు జోరుగా సాగుతున్నాయి. విద్యాధికారులు వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం డబ్బులకు కక్కుర్తి పడి అక్రమ డిప్యూటేషన్లు చేస్తూ అక్రమాలకు తెర లేపారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడంతో పేద విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుంది. దీంతో తమది ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొందరు విద్యాధికారులు ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు అవసరం ఉంటుంది. పేద విద్యార్థులు చదువులను పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అక్రమ సంపాదన ధ్యేయంగా ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు చేస్తున్నట్లు సమాచారం.

తుంగలో తొక్కిన నిభందనలు..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక పాఠశాల నుండి ఉపాధ్యాయులను డిప్యూటేషన్ చేయాలంటే ఆ కాంప్లెక్స్ పరిధి లేదా మండల పరిధిలోని పాఠశాలలకు మాత్రమే చేయాలి కానీ సదరు విద్యాధికారులు ఈ నిబంధనలు మాత్రం పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా అక్రమ డిప్యూటేషన్లకు పాల్పడుతున్నట్లు పలువురు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. మిర్యాలగూడ మండలంలో జరిగిన పలు డిప్యూటేషన్ వివరాలు ఇలా ఉన్నాయి. ఐలాపురంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న నాగమణిని డిప్యూటేషన్‌పై తిరుమలగిరి(సాగర్)కు పంపించారు. కాగా ఐలాపురం గ్రామంలోని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉండడంతో సబ్జెక్టుల టీచర్లు ఎంతో అవసరం ఉంటుంది. కానీ అక్కడ పనిచేస్తున్న నాగమణిని డిప్యూటేషన్ పై పంపించారు. దీంతో ఆ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న కేదారేశ్వరిని అనే ఉపాధ్యాయురాలిని దేవరకొండ నియోజకవర్గం డిండి మండలానికి డిప్యూటేషన్‌పై పంపించారు. త్రిపురారం మండలంలోని రూప్ల తండాలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న సదరు ఉపాధ్యాయుడిని చెన్నాయిపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపించారు. మిర్యాలగూడ మండలంలోని దొండవారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న సైదా అనే ఉపాధ్యాయుని ఉట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్ చేశారు. దామరచర్ల మండలం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. అయితే ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు టీచర్లను డిప్యూటేషన్‌పై వేరే ప్రాంతంలోని పాఠశాలలకు పంపించడం లేదు. అదేవిధంగా జిలకరకుంట తండాలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నపటికీ ఆ విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి ఉపాధ్యాయులు ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళ్తారో కూడా తెలియదు. ఈ విషయం అంత ఎంఈఓ, డిఈఓల కనుసనల్లో జరుగుతున్నప్పటికీ ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అదేవిధంగా రామోజీతండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేరు కానీ ఇక్కడ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మదార్, సైదిరెడ్డిలు విద్యార్థులకు ఎవరికి పాటలు చెప్పకుండానే నెల నెల జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్నారాని పలువురు ఆరోపిస్తున్నారు.

పట్టించుకోని అధికారులు

పై విధంగా విద్యాధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఇటు పేద మధ్యతరగతి గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. కలెక్టర్ ఉత్తర్వులు కూడా లేకుండా విద్యాధికారులు తప్పుడు పద్ధతిలో డిప్యూటేషన్ చేస్తున్నట్లు సమాచారం. దీంతో విద్యార్థులకు పాటలు చెప్పే ఉపాధ్యాయులు లేకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయివేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటికైనా మిర్యాలగూడ విద్యాధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యల తీసుకొని వారిని తక్షణమే సస్పెండ్ చేసి పేద విద్యార్థుల చదువులు ముందుకు సాగేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థి సంఘం నాయకులు కోరుతున్నారు. లేనట్లయితే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వారు పేర్కొన్నారు.

పాఠశాల ప్రయోజనం కోసం సర్దుబాటు చేయాలి


బక్క శ్రీనివాస్‌చారి (టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్)

పాఠశాలల ప్రయోజనం కోసం డిప్యూటేషన్ పై సర్దుబాటు చేయాలి.ఉపాధ్యాయ ప్రయోజనం కాకుండా విద్యార్థులను పాఠశాలలను దృష్టిలో ఉంచుకొని సర్దుబాటు చేయాలి. ఇష్టానుసారంగా సర్దుబాటు చేయడం వల్ల విద్యార్థులు ఉన్న పాఠశాలలకు అన్యాయం జరుగుతుంది. కొంతమందికి మౌఖికంగా ఆదేశాలు జారీ చేయడం సరైనది కాదు. రాజకీయ నాయకులు, పైఅధికారుల ఒత్తిడి మేరకు డిప్యూటేషన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలా కాకుండా పారదర్శకంగా నిర్వహించాలి.

డిప్యూటేషన్ పారదర్శకంగా చేశాం

ఎంఈఓ బాలాజీనాయక్

ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఉపాధ్యాయుల సర్దుబాటు పాదర్శకంగా నిర్వహించాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే నడుచుకున్నాం.



మానసిక ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధవహించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మానసిక ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి అని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సూచించారు. బుధవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని పల్లె దవకానాను ఆయన పరిశీలించి మాట్లాడారు. మానసిక సమస్యలు ఉన్నవారు సూచనలు సలహాలు కొరకు 14416 నెంబర్ కి ఫోన్ చేసి ఉచిత సూచనలు సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సుధా, ఆశా కార్యకర్తలు కళావతి, వెంకమ్మ , సుజాత తదితరులు ఉన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు పట్ల హర్షం వ్యక్తం

నూతనకల్: మండల కేంద్రం నుండి మిర్యాల వరకు బీటీ రోడ్ల నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలను మంజూరు చేయడం పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు కిషోర్ కుమార్ ను తిరుమలగిరిలోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి,పిఏసి ఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ చైర్మన్ సురేందర్ నాయక్ వైస్ ఎంపీపీ జక్కి, పరమేష్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు ఆలయ కమిటీ చైర్మన్ పళ్ళ వెంకన్న ఉప సర్పంచ్ మన్యం రమేష్ పాల్గొన్నారు.



ఉత్తమ డాక్టర్ ప్రశంసా పత్రం అందుకున్న దశరథ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో అసిస్టెంట్ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జాటోతుదశరథ ఉత్తమ డాక్టర్ ప్రశంస పత్రాన్ని ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆరోగ్య విభాగంలో క్లిష్టత సర్జరీలు చేసి జీరో ఫెయిల్యూర్ సక్సెస్ సాధించినందుకు ఈ ప్రశంసా పత్రం వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దశరథ మాట్లాడుతూ తనకు అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందని, ఈ అవార్డు రావడానికి సహకరించిన డిసిహెచ్ ఎస్.వెంకటేశ్వర్లు హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ కరుణ్ కుమార్, ఆర్ ఎం ఓ ఎస్ రవికుమార్ మరియు తోటి డాక్టర్లకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.



శానిటేషన్ ఎస్ఐ అశోక్‌కు ఉత్తమ ప్రతిభ అవార్డు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్నంలోని పురపాలక సంఘం కార్యాలయంలో శానిటేషన్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ప్రతిభ కనపరిచిన శానిటేషన్ ఎస్సై అశోక్‌కు ఉత్తమ ప్రతిభ అవార్డు లభించింది ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డును తీసుకున్నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవార్డు రావడానికి సహకరించిన పరిశుద్ధ కార్మికులకు జవాన్లకు మరో వీధి నిర్వహణ లో సహకారం అందించిన చైర్ పర్సన్ గే ల్లీ అర్చన రవి మున్సిపల్ కమిషనర్ ఎస్ వెంకటేశ్వర్లు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణపై రైతులకు మండలంలోని మచారం గ్రామంలో గడ్డిపల్లి కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డీ. ఆదర్శ్ అవగాహనను కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గడ్డిపల్లి కెవికె మృత్తిక శాస్త్రవేత్త ఏ.కిరణ్, జగన్నాథ్, ఐటీయం యూనివర్సిటీ బిఎస్సి అగ్రికల్చర్ విద్యార్థులు పవన్, తరుణ్, హరీష్, వెంకటేష్, గోవర్ధన్, అజయ్ మరియు రైతులు లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.



మండలాభివృద్ధికి కృషి చేస్తా

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామ శివారులోని మెగా పీపీ మార్గమధ్యలో మండల పరిషత్ నాలుగు లక్షల నిధులతో కల్వర్టుకు బుధవారం ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మందలపు కృష్ణకుమారి వైస్ ఎంపీపీ మల్లెల రాణి, సర్పంచ్ సాదినేని లీలా అప్పారావు, మల్లెల పుల్లయ్య, ఏఈ రాము గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఎంపీఓ, జూనియర్ అసిస్టెంగ్‌కు సన్మానం

నవతెలంగాణ- చివ్వేంల

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఉత్తమ ఎంపీవో గా గోపి, ఉత్తమ జూనియర్ అసిస్టెంట్‌గా దిలీప్ మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదిగా ప్రశంస పత్రం అందుకున్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వారిని ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సన్మానించారు. అనంతరం ఎంపీడీఓ లక్ష్మి మాట్లాడుతూ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలయ్యే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని తంగెళ్లగూడెంలో గ్రామంలో గత నెలలో నిర్వహించిన జీజేఆర్ ఆటలను చూడటానికి వచ్చిన గ్రామానికి పెద్ది తిరుపతమ్మ కిందపడి కాలు విరగడంతో దానికి స్పందించిన మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నగదు రూ.10వేలు, 25 కేజీల బియ్యంను బుధవారం బాధితురాలికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరమ్మధర్మయ్య, ఉపసర్పంచ్ దేశగాని శ్రీనివాస్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కుక్కడప్పు నరేష్, వార్డుసభ్యుడు అబ్బగాని అనసూయకోటయ్య, మంగమ్మ, భిక్షం, నరసయ్య, సుధాకర్, మురళి, కాశయ్య, వీరస్వామి గారు మామిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్



•డీఎస్పీ ప్రకాష్

నవతెలంగాణ-కోదాడరూరల్

శాంతి భద్రతల పరిరక్షణకై కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని డిఎస్పి ప్రకాష్ అన్నారు. బుధవారం పట్టణంలోని బంజర కాలనీలో తెల్లవారుజామున కార్డన్ సెర్చ్... నిర్వహించారు. ఈ సెర్చ్ లో సరేనా పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు 5 ఆటోలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పాత నేరస్తులను గుర్తించి కాలనీవాసులకు ఆన్లైన్లో జరుగుతున్న మోసాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించినట్లుగా తెలిపారు. ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే డయల్ 100 చేసి ఫిర్యాదు చేయాలని సూచించినట్లుగా తెలిపారు. ఈ కార్డన్ సెర్చ్ లో ముగ్గురు సిఐలు, 8 గురు ఎస్సైలు 50 మంది సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదల పక్షపాతి డాక్టర్ దేవదాస్

నవతెలంగాణ-హుజూర్ నగర్ టౌన్

నిరుపేదల పక్షపాతి డాక్టర్ దేవదాస్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగరావు పాండు అన్నారు. బుధవారం విజయవాడలో మృతి చెందిన దేవదాసు అంతిమయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. డాక్టర్ దేవదాస్ హుజూర్ నగర్ పట్టణంలో 35 సంవత్సరాలకుపైగా పేదలకు వైద్య సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన ముగ్గురు పిల్లలను డాక్టర్లను చేసి విజయవాడలో కార్పొరేట్ స్థాయిలో తండ్రి బాటలో వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. దేవదాసు మృతి వారి కుటుంబ సభ్యులకు కాక సిపిఎం పార్టీకి, పేదలకు తీరనిలోటని అన్నారు. వారి ఆశయాలు ముందుకు తీసుకువెళ్లేందుకు నేటి యువత, విద్యావంతులు, మేధావులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,



జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం వెంకటనారాయణ, డాక్టర్ కుటుంబ సభ్యులు కొంజేటి భాస్కర్, బెల్లంకొండ శ్రీను, బెల్లంకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఎడమకాలువ నీళ్ల కోసం రైతులు ఎదురుచూపులు



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలంలోని అమరవరం గ్రామంలో వాడిపోతున్న నామరుమల్లను సీపీఐ(ఎం)మండల కార్యదర్శి పోనసబోయిన హుస్సేన్ బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ ఆరంభం అయ్యి రెండు నెలలు కావస్తుందని సాగర్ ఆయకట్టు పరిధిలో బోరు బావుల కింద నాట్లు పూర్తయి రోజులు గడుస్తున్నా నీటిని ఇంత వరకు విడుదల చేయకపోవడం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వాలలో 480 అడుగులు నీరు ఉన్నప్పుడు సాగునీటిని విడుదల చేశారని ఇప్పుడు 518 అడుగులు ఉన్న నీటిని విడుదల చేయడానికి నిర్లక్ష్యం చేయడంలో అర్థం లేదని రైతులు వాపోతున్నారు. వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సాగర్ ఎడమకాలువ కింద రైతులు ఎస్‌కె సైదా, కదిర సత్యనారాయణరెడ్డి, వుస్తెల సైదిరెడ్డి, బానోతు సైదానాయక్, సైదులు, జిట్టబోయిన అరవింద్ పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

నవతెలంగాణ-నూతనకల్

గ్రామాల సమగ్రాభివృద్ధి మౌలిక సదుపాయాలనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జెడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో తుంగతుర్తి శాసనసభ సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు 15 ఫైనాన్స్ జిల్లా పరిషత్ నిధుల నుండి 5 లక్షల రూపాయలు ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణ పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత పాలకుల నిర్లక్ష్యంతో వీధులన్నీ వృద్ధామయమై నడవడానికి వీలులేని పరిస్థితిలో ఉండేదని సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తుంగతుర్తి శాసనసభ సభ్యులు ప్రత్యేక



కృషితో గ్రామం సమగ్ర అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంపెల్లి రామ్ రెడ్డి మండల నాయకులు బిక్కి బుచ్చయ్య గౌడ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బత్తుల విజయకుమార్ మండల నాయకులు బాణాల సత్యనారాయణ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు పులుసు లింగ మల్లయ్య, కార్యదర్శి బత్తుల సురేష్ ,బత్తుల వెంకన్న పంతం కృష్ణయ్య, బత్తుల రామచంద్రు, బత్తుల గాంధీ పన్నాలసైదిరెడ్డి, బొజ్జ వెంకటేష్, రాములు ఎల్లయ్య, ఇరుగు శీను ,తదితరులు పాల్గొన్నారు.

మహిళా భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కలిగిఉండాలి



నవతెలంగాణ -నేరేడుచర్ల

ప్రతి విద్యార్థిని విద్యార్థులు షీ టీమ్స్, మహిళా భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై పరమేష్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో షీ టీమ్స్ మహిళా భద్రత సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, భరోసా సెంటర్ గురించి,టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా పాఠశాల విద్యార్థి, అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీం హెడ్ కానిస్టేబుల్ జాఫర్, భరోసా సెంటర్ మౌనిక, కిరణ్మయి, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రవీందర్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రవి, స్పందన జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ సీతారాం రెడ్డి పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్యచారి, కృష్ణనాగార్జున, విద్యార్థి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

సివిల్ జడ్జి, అదనపు జిల్లా జడ్జి కోర్టులకు ఆమోదం తెలపండి



నవతెలంగాణ-కోదాడరూరల్

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు జిల్లా జడ్జి కోర్టుల ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున రావు బుధవారం విజ్ఞప్తి చేశారు. బుధవారం పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 20న ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట పర్యటనకు వస్తున్న నేపథ్యంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 130 మంది న్యాయవాదులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వినతి పత్రం అందజేయనున్నట్లు చెప్పారు. గత 15 ఏళ్ళుగా పట్టణంలో సబ్ కోర్టు ఏర్పాటుకు బార్ అసోసియేషన్ ఏర్పాటుకు అనేక రకాలుగా కృషి చేస్తుందన్నారు. 15 ఏళ్ల క్రితమే కోర్టులో సబ్ కోర్టు ఏర్పాటు చేసేందుకు అర్హతలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర హై కోర్టు ప్రాతిపదిక ప్రకారం 500 కేసులు ఉంటే ఒక కోర్టు ఏర్పాటు జరుగుతుందని ఆయన వివరించారు. ప్రస్తుతం కోర్టులో 6 వేలకు పైగా కేసులు ఉన్నాయని ఈ నేపథ్యంలో కక్షిదారుల ప్రయోజనాల దృష్ట్యా అన్నీ అర్హతలు వున్న పట్టణం కు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జిల్లా అదనపు కోర్టులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర హైకోర్టు నుండి 2021 డిసెంబర్ నెలలోనే రాష్ట్ర హైకోర్టు నుండి రాష్ట్ర సచివాలయానికి కోర్టుల ఏర్పాటుకు లేఖలు అందాయని తెలిపారు. అందరి సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా అదనపు కోర్టుల ఏర్పాట్లు భాగంగా కోదాడలో సీనియర్ సివిల్ జడ్జి , అదనపు జిల్లా జడ్జి కోర్టు ల ఏర్పాటుకు అనుమతుల ఉత్తరువుల జారీకి సీఎం కార్యాలయానికి దస్త్రాలు పంపారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కోదాడ లో కోర్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపి కక్షిదారుల, న్యాయవాదుల, నియోజకవర్గ ప్రజల కలలను సాకారం చేయాలని ఆయన మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు .ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాధు శరత్ బాబు, కోశాధికారి జానీ పాషా, కార్యవర్గ సభ్యులు దొడ్డ శ్రీధర్, నాగరాజు, సీనియర్ న్యాయవాది వెజెళ్ళ రంగా రావు, న్యాయవాదులు తాటి మురళి, రియాజ్, మందా వెనటేశ్వర్లు, శరత్, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వాల నమోదు



నవతెలంగాణ-హుజూర్ నగర్/హుజూర్ నగర్ టౌన్

యుటిఎఫ్ హుజూర్ నగర్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి రాజశేఖరరెడ్డి రామకృష్ణ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలో విజయవంతంగా సభ్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు ఉపాధ్యాయ రంగ సమస్యలపై యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని అదేవిధంగా ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లను వెంటనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లక్ష్మీకాంత్, గోవింద శ్రీను, వెంకటేశ్వర్లు, ముత్యాలరావు, చిక్కుళ్ళ గోవిందు, జ్యోతి, రామకృష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరిక

•ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనంతగిరి మండలం పాలారం గ్రామానికి చెందిన, నడిగూడెం మండలం కేసాపురం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి, సంక్షేమాలను చూసి యావత్ ప్రజానీకం బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు ,పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



20న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి

•బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య

నవతెలంగాణ- తుంగతుర్తి

ఈనెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మేరకు మంత్రి జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కలెక్టరేట్, వైద్య కళాశాల, మార్కెట్ తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు మండలం నుంచి సుమారు 3000 మందిని తరలించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, కటకం వెంకటేశ్వర్లు, దొంగరి శ్రీనివాస్ ,పులుసు వెంకటనారాయణ, జలంధర్, దుర్గయ్య వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



లెప్రసీ డిటెక్షన్ క్యాంపెయిన్ పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

కుష్టువ్యాధిపై అవగాహన కల్పించాలని నేటి నుండి 31వ తేదీ వరకు నిర్వహించే లెప్రసీ కేసులు డిటెక్షన్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆశ కార్యకర్తలచే ఇంటింటికీ వెళ్లి ప్రతీ కుటుంబ సభ్యులను శరీరం పై ఎలాంటి స్పర్శ లేని మచ్చలను గుర్తించి వారికి ఎం డి టి ద్వారా వైద్యం అందించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు వారికి సహకరించాలని కోరారు. కుష్ఠ వ్యాధిని సకాలంలో గుర్తిస్తే అంగవైకల్యం ఏర్పడకుండా ఉండవచ్చునని తెలిపారు. వారి వెంట డాక్టర్ మల్లెల వందన, సిహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, డిప్యూటీ డి పి ఎం ఓ లు థామస్, సురేష్, ప్రసాద్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఈనెల లెప్రసీ కేసులు డిటెక్షన్ క్యాంపెయిన్ సక్రమంగా నిర్వహించాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట. చరణ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డిప్యూటీ డీపీఎం థామస్, , ప్రసాద్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా గృహలక్ష్మి ఇండ్లు మంజూరు చేయాలి

•గ్రామ సర్పంచి ముత్తినేని కోటేశ్వరరావు

నవతెలంగాణ-అనంతగిరి



గృహలక్ష్మి లబ్ధిదారులను రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామాలలో గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని అమీనాబాద్ గ్రామ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖాళీ ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షల రూపాయల గృహలక్ష్మి పథకానికి లబ్ధిదారులు వేలాదిమంది దరఖాస్తులు చేసుకున్నారని అర్హత కలిగిన వారికి మాత్రమే పార్టీలకి అతీతంగా గ్రామసభల ద్వారా ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని 9 సంవత్సరాలు మభ్యపెట్టిన ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో అనంతగిరి మండలంలో ఇవ్వకుండా మొండి చేయి చూపించిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన విధంగా గ్రామ గ్రామాన పూర్తిస్థాయిలో ఇండ్లను మంజూరు చేయాలని కోరారు.

సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని విజయవంతం చేయాలి



ఆత్మకూర్ఎస్ : ఈ నెల18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సామజిక చైతన్య యాత్ర విజయవంతం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు బత్తుల వెంకన్న కోరారు. బుధవారం మండల పరిధిలోని పాతర్లపాడ్‌లో కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు భీమగాని గంగయ్య,జిల్లా నాయకులు కట్ట గోవర్ధన్ ,యువజన సంఘం అధ్యక్షులు, కట్ట అజయ్, భీమగాని రాములు, వెంకటయ్య అంజయ్య లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

నవతెలంగాణ-గుండాల

మండలంలోని వస్తాకొండూరు గ్రామంలో పశు వైద్య , పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సుమారు 250 పశువులకు ఉచితంగా గాలికుంటు,ముద్దచర్మ వ్యాధి టీకాలతో పాటు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ పిట్టల హేమలత పూర్ణచందర్,పీఏసీఎస్ ఛైర్మన్ లింగాల భిక్షం గౌడ్,మార్కెట్ వైస్ ఛైర్మన్ మూగల శ్రీనివాస్,ఉపసర్పంచ్ పాలబిందెల లక్ష్మయ్య,మండల పశు వైద్యాధికారి డా.ప్రత్యుష,విఎ ప్రవీణ్,మదర్ డెయిరీ సూపర్ వైజర్ జక్కుల శ్రీను,గోపాలమిత్రలు గోవింద్,నరేష్,కిష్టయ్య,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లోమొక్కలు నాటిన ఎమ్మెల్యే సునీత

నవతెలంగాణ- ఆలేరుటౌన్

రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్, ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా తన జన్మదినం పురస్కరించుకొని, రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసన సభ్యురాలు తన నియోజక వర్గంలో అభిమానుల సమక్షమంలో మొక్కలు నాటారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కె సి ఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం కార్యక్రమం తో రాష్ట్రమంతా పచ్చధనం తో ఆహ్లాదకరంగా ఉందని తెలిపారు . దీనికి మద్దతుగా సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చేపట్టి పచ్చధనం పైన అవగాహనా పెంచుతూ పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు .

'మునుగోడు'గురించి తెలుసుకుందాం!



నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మునుగోడు నియోజకవర్గం 1967లో ఏర్పడింది.56యేండ్ల చరిత్ర ఉంది. ఇప్పటికి 13 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. మునుగోడులో 2985,2023లోరెండు సార్లు ఉప ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు ఆరుగురు వ్యక్తులే మునుగోడును ఏలారు. కాంగ్రెస్ ఆరు, సీపీఐ ఐదు,టిఆర్ఎస్ రెండు పర్యాయాలు పదవులు చేపట్టారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన పాల్వాయి గోవర్ధన్ రెడ్డి1967,1972,1978,1983, 1999 ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు.అదే పార్టీకి చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2018లో ఒకసారి గెలుపొందారు. సీపీఐ పార్టీకి చెందిన ఉజ్జయిని నారాయణరావు 1985,1989,1994 మూడు పర్యాయాలు, అదే పార్టీకి చెందిన పల్లా వెంకట్ రెడ్డి 2004లో,ఉజ్జయిని యాదగిరిరావు 2009లో గెలపొందారు.టిఆర్ఎస్ పార్టీకి చెందిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 2014,2023 లో గెలుపొందారు. మునుగోడు నియోజకవర్గం1967,2008లో ఇప్పటివరకు రెండుసార్లు పునర్విభజనకు గురైంది. 2008 పునర్విభజనతో గుర్రంపోడు,చింతపల్లి మండలాలను తొలగించారు. అదేవిధంగా చిట్యాల మండలంలోని తాళ్ల వెల్లంల, వెంబాయి,ఎలికట్టె గ్రామాలను తొలగించి అదనంగా చౌటుప్పల్ మండలాన్ని చేర్చారు. మునుగోడు నియోజకవర్గం నల్లగొండ,యాదాద్రి భువనగిరి,రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల సరిహద్దుల్లో విస్తరించి ఉంది. మునుగోడు శాంతి భద్రతలను నల్లగొండ జిల్లా, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పోలీసులు పర్యవేక్షిస్తున్నారు.

మునుగోడు గత చరిత్ర

స్వాతంత్ర్య అనంతరం చౌటుప్పల్ లోని చిన్న కొండూరు గ్రామం మునుగోడు నియోజకవర్గ కేంద్రంగా ఉండేది. చిన్న కొండూరు నియోజకవర్గ కేంద్రంగా 1952,1957,1962,1965 లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.అప్పటి పునర్విభజనలో భాగంగా చిన్న కొండూరు నియోజకవర్గాన్ని రద్దుచేసి మునుగోడు నియోజకవర్గం. చౌటుప్పల్ మండలాన్ని భువనగిరి నియోజకవర్గంలో కలిపారు.1967 నుంచి మునుగోడుకు ఎన్నికలు జరిగాయి.40 సంవత్సరాల తర్వాత మళ్లీ పునర్విభజన జరిగింది.దీంతో చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు పూర్వపు నియోజకవర్గ కేంద్రం మళ్లీ మునుగోడులో కలిసింది. దీంతో గత చరిత్ర పునరావృతమైంది.

.నియోజకవర్గంలోని మండలాలు: 1.చౌటుప్పల్ 2. సంస్థాన్ నారాయణపురం 3.మునుగోడు 4.చండూరు 5.మర్రిగూడెం 6.నాంపల్లి 7. గట్టుప్పల్

పెండింగ్ సమస్యలను పరిష్కరించడంలో విఫలం



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు అన్నారు.ఇండ్లు, ఇండ్ల స్థలాలు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాన్యులకు చేసింది ఏమీ లేకున్నా గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు జిఎస్టి బారాలు మోపి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట పట్టణం, మండలంలో పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.గృహలక్ష్మి పథకాన్ని పొడిగించి అర్హులైన వారందరికీ అవకాశం కల్పించాలని కోరారు.అనంతరం తహసిల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి ,పెద్ద కందుకూరు సర్పంచ్ భీమ గాని రాములు గౌడ్ ,నాయకులు కల్లే స్వామి ,ఎస్కే లతీఫ్ ,వంటేరు పెంట రెడ్డి, బండ్రెడ్డి ఈశ్వర్ రెడ్డి ,పత్తినరసింహులు ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకిట్లు పంపిణీ చేసిన శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -చౌటుప్పల్ రూరల్



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి క్రీడాకట్లను పంపిణీ చేశారు. మండలంలోని తూప్రాన్ పేట, దండు మల్కాపురం, కొయ్యలగూడెం, కైతాపురం, ఎల్లగిరి, ధర్మాజీగూడెం, ఎల్లంబాయి, దేవలమ్మ నాగారం, పీపల్ పహాడ్, అల్లాపురం, ఎనగండితండ,దామెర, చింతలగూడెం గ్రామాలలో స్కూల్ విద్యార్థులకు, యువకులకు పంపిణీ చేశారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో,యువకుల్లో ఆటలు ఆడటం వల్ల మానసిక స్థైర్యం మానసిక ఎదుగుదల పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, సర్పంచులు ఎలువర్తి యాదగిరి,శ్రీనివాసరెడ్డి,రిక్కల ఇందిరసత్తిరెడ్డి,గుర్రం కొండల్, బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి,నారెడ్డి అభినందన్ రెడ్డి,చిన్నం బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేకుండా చెక్ డ్యామ్ నిర్మించడంపై నిరసన

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామంలోని బిక్కేరు వాగులో నిర్మించిన చెక్ డ్యాం నాణ్యత లేకుండా నిర్మించారని, నాణ్యత లేకుండా నిర్మించడంతో కొద్దిపాటి వరద నీటికే చెక్ డ్యాం దెబ్బతిన్నదని



సీపీఐ(ఎం) మోత్కూరు, గుండాల మండలాల కార్యదర్శులు గుండు వెంకటనర్సు, మద్దెపురం రాజు ఆరోపించారు. సీపీఎం మోత్కూరు, గుండాల మండలశాఖల ఆధ్వర్యంలో బుధవారం సదర్శాపురం చెక్ డ్యాం వద్ద నిరసనవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెక్ డ్యాంను నాసిరకంగా నిర్మించడంతో పగుళ్లు పట్టి దెబ్బతిన్నదని, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిక్కేరు వాగులో చెక్ డ్యాం నిర్మాణం ద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం రూ.6.09 కోట్ల నిధులు ఖర్చు చేసిందని, అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా నాణ్యత లేకుండా నిర్మించడంతో పగుళ్లు పట్టిందని, రక్షణ గోడ దెబ్బతిని కొట్టుకపోయిందని, నీరు లీకేజీ అవుతుందని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి చెక్ డ్యాంను పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దడిపెల్లి ప్రభాకర్, సత్యనారాయణ, ఎండి. ఖలీల్, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, వడ్డెపల్లి లక్ష్మణ్, నిఖిల్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

అన్ని థియేటర్లలోనూ గాంధీజీ చిత్రం

- **జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి**

భువనగిరి రూరల్ :జిల్లాలోని 8 సినిమా థియేటర్లలో గాంధీ చలనచిత్రాన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల కోసం ప్రదర్శిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి లోని భద్రాద్రి, వసుంధర, వలిగొండ లోని వెంకటేశ్వర, చౌటుప్పల్ లో అంజిరెడ్డి, శ్రీనివాస, మోత్కూర్ లోని శ్రీ వెంకటేశ్వర, రాజపేటలోని వంశీ చక్ర, యాదగిరిగుట్ట లోని లక్ష్మీ థియేటర్లో ఈనెల 14 నుండి 24వ తేదీ వరకు గాంధీ చలన చిత్రాన్ని రోజు ఉదయం 10.00 గంటల నుండి ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. బుధవారం జరిగిన ప్రదర్శనలో 8 సినిమా థియేటర్లలో 3498 మంచి విద్యార్థులు వీక్షించినట్లు తెలిపారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

విద్యుద్ఘాతంతో గేదె మృతిచెందిన సంఘటన బుధవారం భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు రాసాల వెంకటేష్ గేదెలను మెపుతుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుద్ఘాతానికి మృతిచెందింది. సుమారు 80000 రూపాయల గేదె ప్రమాదానికి గురి చనిపోవడంతో రైతు కన్నీరుగా విలువేస్తున్నారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వము ఆదుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరారు.

ఘనంగా ఎమ్మెల్యే గొంగిడి సునీత జన్మదిన వేడుకలు



- **కుటుంబ సమేతంగా లక్ష్మీ నరసింహ లిస్వామిని దర్శించుకున్న సునీత మహేందర్ రెడ్డి**

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం గుట్ట పట్టణంలోని నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేకును ఆమె కట్ చేశారు.బీఆర్ఎస్ ఆధ్వర్యంలో



సింహద్వారం దగ్గర ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ ,జెడ్పిటిసి తోటకూరి అనురాధ ,నాయకులు మిట్ట వెంకటయ్య , పాపట్ల నరహరి ,మారేడ్డి కొండల్ రెడ్డి , గుణగంటి బాబురావు ,బండ బాల సిద్దులు ,ఈదులకంటి భాస్కర్ ,గడ్డమీది శ్రీనివాస్ కాల్నే భాస్కర్ ,ముక్కెర్ల అండాలు ,ఆవుల సాయి ,పయ్యావుల శీను ,ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రాజాపేట : ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం రాజాపేట మండలంలోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని గాంధీ చౌరస్తా వద్ద మొదలుగా గజమాలతో బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే సునీతకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ పూలమాలతో బొక్కేతో స్వాగతం పలికారు. అనంతరం గాంధీ చౌరస్తా నుండి ఫంక్షన్ హాల్ వరకు బాణసంచా కాల్చుతూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీకి సైనికుల



పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అందరి ఆదరణ అభిమానాలు తనపైన ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూడి వెంకట్రాంరెడ్డి గొల్లపల్లి రామ్ రెడ్డి ఆరుకాల గాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్ ఎంపీపీ బాలమణి సర్పంచి వసుపరి ధనలక్ష్మి విష్ణు బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, గుంటి మధుసూదన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకల ఉపేందర్, సంధిల భాస్కర్ గౌడ్, ఎంపీటీసీ రాపోలు కవితా తిరుపతిరెడ్డి, మరల నాగరాజు, నకిర్త కనకరాజు,లక్ష్మారెడ్డి, తిరుమలేష్, లక్ష్మణ్, రామచంద్రారెడ్డి, బిక్షపతి, గోపిరెడ్డి ,శ్రవణ్ కుమార్, సంతోష్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు టౌన్ : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో, మున్సిపల్ ఛైర్మెన్ వస్పరి శంకరయ్య పట్టణంలో 12 వార్డులో వార్డ్ అధ్యక్షుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎండి .ఫయాజ్ ,ఎండి.జమాల్ ద్వారాపండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ హైస్కూల్లో ఆలేటి అనిల్ ద్వారా విద్యార్థులకు 500 స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. అనంతరం ఆలేరు అంబేద్కర్ విగ్రహం ఎదురుగా కేక్ కటింగ్ చేసి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.



పట్టణమంతా గులాబీ జెండాలతో ఆర్చి బోర్డులతో గులాబీ మయంగా మారింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ ఛైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్ ,మున్సిపల్ వైస్ ఛైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్ ,జిల్లా ఆర్టిఏ మెంబర్ పంతం కృష్ణ, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడపు బాలస్వామి , పీఏసీఎస్ వైస్ ఛైర్మెన్ చింతకింది చంద్రకళ మురహరి, కౌన్సిలర్లు రాములు రాయపురం నరసింహులు, కందుల శ్రీకాంత్, జూకంటి శ్రీకాంత్, మూర్తల సునీత, రమణారెడ్డి, దాసి నాగలక్ష్మి ,సెక్రటరీ జనరల్, మార్కెట్ డైరెక్టర్లు కుండే సంపత్, పత్తి వెంకటేష్, పాషికంటి శ్రీనివాస్, ముదిగొండ శ్రీకాంత్, దయ్యాల సంపత్ ,మహిళా అధ్యక్షురాలు సీస మహేశ్వరి పట్టణ యువజన అధ్యక్షుడు పూల శ్రావణ్ , విద్యార్థి విభాగం అధ్యక్షుడు బింగి గణేష్ ,మాజీ సర్పంచ్ చింతకింది మురళి , షరాబు సంతోష్, కుతాటి అంజన్, బీదని బాలరాజు ,ఎండి ఫయాజ్ , జింకల భరత్ ,ఎండి మహమ్మద్ , టింకు తదితరులు పాల్గొన్నారు.



గుండాల : మండలంలో ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు అన్ని గ్రామాల తోపాటు,మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్,మాజీ జడ్పీటీసీ మండడి రామకృష్ణారెడ్డి సర్పంచ్ లు దార సైదులు,పాల అబ్బులు నాయకులు సోమిరెడ్డి,రాములు, శ్రీనివాస్,వెంకన్న యూత్ నాయకులు రంజిత్ రెడ్డి,దయాకర్,రాజు, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : మండలంలోని రాఘవపురం గ్రామంలో ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను గ్రామ సర్పంచ్ బక్క రాంప్రసాద్ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్, సీనియర్ నాయకులు పరిధి సంతోష్ ,వార్డు సభ్యులు నరేష్, మల్లేష్ ,రామ్ రెడ్డి ,బాలరాజు ,తిరుపతిరెడ్డి, పరశు రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని శారాజీపేట గ్రామంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ పీఏసీఎస్ చైర్మెన్ మల్లేశం, సెక్రటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, యువజన విభాగం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చిరమైన వెంకటేష్ ,ఉప సర్పంచ్ కంతి మహేందర్, సర్పంచులు బండ పద్మ పర్వతాలు, కోటగిరి జయమ్మ ,వంగాల శ్రీశైలం, కోటగిరి పండరి, వడ్ల నవ్య శోభన్ బాబు, ఎంపీటీసీ



జూకంటి అనురాధ అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకట పాపిరెడ్డి, బండ మహేందర్ ,బాకీ శ్రీను ,సుంచు మహేందర్ ,నాయకులు మొరిగాడి అశోక్, పసుపుల సురేష్ ,దూడల శ్రీధర్ ,మురిగాడి శ్రీనివాస్ ,దారా సురేష్ ,గంగరాజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని గొలనుకొండ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకులు ఆలేరు శాసనసభ్యురాలు ,ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా గజమాలతో ఘనంగా సన్మానించారు అనంతరం గ్రామంలో స్వీట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమంలో కంద్రు కార్తీక్, మారుపల్లి రజనీకాంత్ ,వల్ల మల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో మాజీ ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షులు పిక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలేరు శాసన సభ్యురాలు,ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వెంటిక మధు ,నాయకులు బండ జాంగిర్ ,ఐలయ్య, రమేష్, గణేష్ ,సంతోష్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని నవయుగ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కేక్‌కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి సంఘం అధ్యక్షులు కటోసి బాలస్వామి,మాజీ సర్పంచ్ కేంసారం శంకరయ్య, ప్రధాన కార్యదర్శి పర్రె యాదగిరి, ఉపాధ్యక్షులు తుంగని భాష ,మాజీ అధ్యక్షులు పండుగ కృష్ణ ,గంగోజి నాగరాజు, షాదం నరసింహ ,సభ్యులు మైలారం బిక్షపతి, పండుగ మహేష్, కేంసారం యాదయ్య, పర్రె వెంకటేశం ,తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

- **ఐదు కోట్లతో మినీ ట్యాంక్ బండు ఏర్పాటు**
- **ఎండాకాలం నిండుకుండ లాగా నీరు**
- **డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి**

నవతెలంగాణ-ఆలేరురూరల్

రైతులకు కరెంటు కష్టాలు ఉండటంతో 24 గంటలు కరెంటు ఇవ్వాలని దృఢ సంకల్పంతో రైతులకు నేనున్నానని భరోసా కల్పించి రైతుల పక్షపాతిగా నిలిచిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని డీసీసీబీ ఛైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం లాంటి బాహుబలి ప్రాజెక్టు వల్ల అనేక పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామన్నారు. నియోజకవర్గం లోని కొలనుపాక గ్రామానికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధిలో అగ్రగామి గ్రామంగా నిలిచేటట్టు చేసామన్నారు. పిల్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ఐదు కోట్ల రూపాయలతో పూర్తి చేశామన్నారు ఆలేరు నుండి కొలనుపాక పాల సెంటర్ వరకు బీటీ రోడ్డు ఆరు కోట్ల రూపాయలతో చేశామన్నారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా కొలనుపాక సబ్ స్టేషన్ నుండి జైన్ మందిర్ వరకు డబుల్ రోడ్డు కొరకు ఒక కోటి నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఒక కోటి నలభై లక్షలు సీసీ రోడ్లు గ్రామంలో పని పూర్తి చేశామన్నారు. యూత్ బిల్డింగ్ కు 9 లక్షల 50 వేలు హై లెవెల్ బ్రిడ్జికి నాలుగు కోట్ల 50 లక్షలు జంగాల కాలనీలో 40 లక్షలతో కలవట్టు నిధులు వివిధ కుల సంఘాలకు 20 లక్షల నిధులు కేటాయించామని తెలిపారు. అనంతరం రాఘవపురం గ్రామానికి చెందిన కురుమ సంఘం అధ్యక్షులు మేకల మహేష్ పార్టీలో చేరారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ



కార్యక్రమంలో మదర్ డెయిరీ ఛైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి ,డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి ,గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, మహిళా అధ్యక్షురాలు గడ్డం అనిత ,రాఘవపురం సర్పంచ్ బక్క రాంప్రసాద్ ,విద్యా కమిటీ ఛైర్మన్ కొండల్, వార్డు సభ్యులు జంగపరిశురాములు, గుర్రాల బాలరాజు, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు భానుచందర్, నాయకులు పరిధి సంతోష్ , తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహ స్వామి వారిని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే శ్రీనివాస్ మానే, చామల కిరణ్, బీర్ల ఐలయ్య



నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని బుధవారం, కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్ర హాంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీనివాస్ మానే, టీపీసీసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఘనంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు. అనంతరం బీర్ల ఐలయ్య నివాసంలో శ్రీనివాస్ మానేని, చామల కిరణ కుమార్ రెడ్డిని బీర్ల ఐలయ్య-అనిత దంపతులు శాలువా తో సన్మానించి, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చీర శ్రీశైలం, కౌన్సిలర్ యం. మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, పట్టణాధ్యక్షుడు బందరు బిక్షపతి గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

- **సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం



పల్లె జంగారెడ్డి ఆశయాలను పార్టీ ఎప్పటికీ మరువదని సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, మునుగోడు ఇన్‌చార్జి నెల్లికంటి సత్యం అన్నారు.బుధవారం మండలంలోని లింగం వారి గూడెం గ్రామంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు పల్లె జంగారెడ్డి 3వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పల్లె జంగారెడ్డి చిన్న వయసు నుండి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితులై చివరి వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించారన్నారు.పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నియమ నిబంధనలతో ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు.జంగారెడ్డి ఉమ్మడి సర్వేలు గ్రామపంచాయతీ ఇన్చార్జిగా ఉంటూనే రాచకొండ భూ పోరాటంలో పాల్గొన్నారన్నారు. ఆయన ఆశయ సాధనకు కార్యకర్తలు పునర్ అంకితం అవ్వాలన్నారు. అంతకుముందు ఆయన స్మారకస్తుపంపై జెండా ఎగురవేసి పూలమాలలతో నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సానికట నాయకులు బచ్చనగోని గాలయ్య,కే. శ్రీనివాస్,మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,పల్లె శేఖర్ రెడ్డి,ముత్యాల యాదిరెడ్డి,దేశిడి నరేందర్ రెడ్డి,చిలువేరు అంజయ్య,కలకొండ సంజీవ, సురివి నరసింహ,మంచాల జంగయ్య,కొండూరు వెంకటేశం,తోకల రాంరెడ్డి,మంచాల సైదులు, పల్లె సరళ,బత్తుల పెంటయ్య,జంగారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ వర్థంతి

నవతెలంగాణ -ఆలేరు టౌన్

మాజీ ప్రధానమంత్రి భారతరత్న గ్రహీత అటల్ బిహారి వాజపెయ్ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణంలో బీజేపీ నాయకులు వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి. జహంగీర్, పి. మహేష్, రాజు, జెట్టసిద్దులు,కె. రాజు, అయిలి. సందీప్,కుడికాల. మురళి, పత్తి. రాములు, మల్లెడ్డి నరసింహారెడ్డి,బండ శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంగా ఆలేరు ప్రభుత్వాసుపత్రి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిసమస్యల వలయంగా మారిందని పీవైఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బెజాడి కుమార్ అన్నారు. పట్టణంలో బుధవారం ప్రగతిశీల యువ జన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సర్వే చేశారు. ఆస్పత్రిలో సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్, నాగేంద్రబాబు , బాలకృష్ణ , నరేష్ ,కుమార్ , ఉదయ్ , వెంకటేష్ , వేణుగోపాల్ రెడ్డి, కృష్ణ , నరేష్ ,రవి, జమాల్, అఫ్రోజ్ ,వెంకటేష్ , చిరంజీవి, రమేష్ , వేణుగోపాల్ ,లావణ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయుసీ మండల కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ-గుండాల

మండలంలోని సుద్దాల గ్రామంలో ఏఐటీయుసీ మండల కౌన్సిల్ సమావేశం గూడ నర్సయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మరియు జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డిలు మాట్లాడుతూ ఏఐటీయుసీ సభ్యత్వ కార్డు ఉన్న ప్రతి కార్మికుడు ప్రమాదంలో పాక్షిక అంగవైకల్యం అయితే 5 లక్షలు,మరణిస్తే 10 లక్షల బీమా ఇవ్వాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కూసుమాని హరిచంద్ర,కే రాజయ్యసిహెచ్ వెంకటేష్, ఏఐటీయుసీ మండల అధ్యక్షులు సీమోను,జనగామ జిల్లా ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు శీను,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ శ్రీను,సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య,కొమురయ్య,స్వామి,జోసెఫ్,కృష్ణ,హరి తదితరులు పాల్గొన్నారు.

శివాజీ యూత్ అసోసియేషన్ ఎన్నిక

నవతెలంగాణ -చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామం లో బుధవారం శివాజీ యూత్ అసోసియేషన్ ఎన్నిక జరిగింది. ఎన్నిక మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్,మాజీ అధ్యక్షులు మునుకుంట్ల నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులుగా దేప శ్యాంసుందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాచర్ల ఈశ్వర్,ప్రధాన కార్యదర్శిగా ముదిగొండ మహేష్ సభ్యులుగా మహేష్,మధుసూదన్ రెడ్డి, రాజేష్,దిలీప్,వెంకటేష్,నరేష్ చిన్ని,శివకృష్ణ కార్యక్రమంలో బుర్ర ముత్యాలు గౌడ్, బొంతల రఘుపతి,మహేష్,ఐలయ్య, మస్తాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి చేసిన నిందుతులని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో పనిచేస్తున్న విలేకరులకు ఇండ్ల స్థలాల కోసం అధికారులు బుగ్గ బావి గూడెంలో గ్రామ రెవెన్యూ పరిధిలో కేటాయించిన భూమిలో నివాసయోగ్యంగా మార్చుకుంటుండగా కొందరు వ్యక్తులు అకారణంగా జర్నలిస్టులపై దాడి చేయడం సరి కాదని నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం డి. షానూర్ బాబా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు.సమాజంలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్న జర్నలిస్టులపై దాడి చేయడం దుర్మార్గమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ కాజా పసియుద్దీన్, జిల్లా కార్యదర్శి బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, మండల ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాసిం పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో బుధవారం గెస్ట్ హౌస్ వద్ద ఆలేరు మండల ఫొటోగ్రాఫర్ , వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా రాయపురం నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో తునికి దశరథ, ఆకుపత్తిని ప్రభాకర్, గుండు మధుసూదన్, వెంగళదాస్ హరిబాబు, ఇప్పకాయల ప్రభాకర్, రాయపురం శేఖర్, కోలా నరేష్, రాయపురం శ్రీనివాస్, వెంగల్ దాస్ శ్రీకాంత్, రాయపురం భాస్కర్, గంజి వెంకటేష్, తిరుమలపాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పురపాలక సంఘంలోని పారిశుధ్య కార్మికురాలు మొగిలిపాక హంస ప్రమాదవశాత్తు కింద పడి గాయపడింది. బుధవారం మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీ పంగరెక్క స్వామి గారు, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-గుండాల

మండలంలోని వంగాల గ్రామానికి చెందిన చిప్పలపెల్లి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు.ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరైన బీఆర్ఎస్ సభ్యత్వ బీమా రూ:2 లక్షల చెక్కుని బీఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్,మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ ఖలీల్,వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, సర్పంచ్ లు పాల అబ్బులు,దారా సైదులు నాయకులు గార్లపాటి సోమిరెడ్డి,సంగి వేణుగోపాల్,కోలుకొండ రాములు, వంగూరి మల్లేష్,రంగారెడ్డి, చిప్పల పెల్లి నర్సయ్య,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జటంగి రాజు యూత్ నాయకులు అల్ల రంజిత్ రెడ్డి, కొమ్మగళ్ల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణలో కాంగ్రెస్ నాయకుల మధ్య కీచులాట

జెండా తాడు, కర్ర పట్టుకుని నేనంటే నేను జెండా ఎగరేస్తానని వాగ్వాదం

నవ తెలంగాణ -ఆలేరు టౌన్



ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కీచులాట జరిగింది. నేనంటే నేను జెండా ఆవిష్కరిస్తానంటూ పార్టీలోని ఇరువురు మధ్య తగాదా వచ్చింది. సీనియర్ నాయకులుగా ,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న జనగామ ఉపేందర్ రెడ్డి సీనియర్గా తనకు అవకాశం ఇవ్వాలంటూ జెండా ఆవిష్కరణ నేనే చేస్తానంటూ ముందుగానే మాజీ శాసనసభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి సమక్షంలో చెప్పారు. వారు సరే అనడంతో అంతా బాగానే ఉంది. ఇంతలోనే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకట్రాజు మండల పార్టీ అధ్యక్షుడిగా తనకే అవకాశం ఇవ్వాలంటూ ఉపేందర్ రెడ్డిని జరిపే ప్రయత్నం చేశారు. దీంతో తీవ్ర వాగ్వాదం నెలకొంది. జెండా తాడును నేనే ఎగరేస్తాను అంటే, నేనే ఎగరేస్తానంటు ఇరువైపులాగారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నగేష్, పార్టీ సీనియర్ నాయకులు నీలం పద్మా వెంకటస్వామి, ఎగిడి యాదగిరి , ఎంఎస్ విజయ్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ కే.సాగర్ రెడ్డి ఇరువురుకి నచ్చజెప్పి వారించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వాగ్వాదం సద్దుమణగలేదు. చేసేదేమీ లేక , మాజీ శాసనసభ్యులు, డాక్టర్ నగేష్ అక్కడి నుండి వెనుదిరిగారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం కు వెళ్లిపోయారు. వగ్వాదం జరుగుతుండగానే జనగాం ఉపేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గ వ్యాప్తంగా గత 20 ఏండ్ల నుండి పెద్దదిక్కుగా పనిచేస్తున్నప్పటికీ కొందరు ఓర్వలేక నన్ను వివాదాల్లోకి లాగే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కొండరాజు వెంకట్రాజును తానే మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించానని చెప్పారు. పెద్దాయన నాని చూడకుండా, కనీస గౌరవ మర్యాదలు కూడా ఇవ్వడం తెలియద అని నిలదీశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు మండల పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నానని పెద్దాయన పెద్ద మనసుతో అర్థం చేసుకోక పంచాయతీ పెడుతున్నారేంటి అని అన్నారు. ఆగస్టు 15 జెండా ఆవిష్కరణలో ఈ పంచాయతీ ఏంటని పట్టణవాసులు ముక్కు మీద వేలేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇదంతా మామూలే అని కాంగ్రెస్ పార్టీ సభ్యులు సరిదిద్దుకున్నారు.వివాదం దాదాపు 20 నిమిషాల పాటు సాగింది. పార్టీ సభ్యులందరూ ఇరువురికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రచారం నిర్వహించాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు, వినియోగించుకునేలాఓటు ప్రాముఖ్యతపై ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర జాయింట్ ఎన్నికల ప్రధాన అధికారి సర్పరాజ్ అహ్మద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం నాడు రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణ సమీపిస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్నోఅవుట్ పెరిగే దిశగా అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్నటువంటి తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క కళ్యాణ మండపాన్ని టౌన్ హాల్ గా మార్చాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ లేఖ రాసారని తప్పుడు ప్రచారంచేస్తున్నవారు ఆత్మ విమర్శ చేసుకోవాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ టిటిడి కళ్యాణమండపం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఫ్లోర్ లీడర్ సమావేశంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ ఉన్నారని ఆ సమయంలో ప్రమోద్ కుమార్ చర్చ చేశారా అనే విషయాన్ని ఆలోచన చేసుకోవాలన్నారు. సామరస్యంగా ఉన్న ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించడానికి కుట్రలు పడడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ, 23వ వార్డు కౌన్సిలర్ పడిగల రేణుక ప్రదీప్, మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

టికెట్లు అమ్ముకునే పార్టీకి రాష్ట్రం అప్పగిస్తే అంధకారమే

-మోత్కూరు మార్కెట్ చైర్మెన్ యాకూబ్ రెడ్డి

నవతెలంగాణ-మోత్కూరు



టికెట్లు అమ్ముకునే పార్టీకి రాష్ట్రం అప్పగిస్తే అంధకారమవుతుందని మోత్కూర్ మార్కెట్ చైర్మెన్ కొనతం యాకూబ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోసం కాంగ్రెస్ అడ్డదారులు తొక్కు తుందని, పార్టీ టికెట్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి స్వంత పార్టీ నాయకులనుంచే దరఖాస్తుల పేరిట రూ.50 వేల వరకు వసూలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. దరఖాస్తుల స్వీకరణకే డబ్బులు వసూలు చేస్తున్న కాంగ్రెస్ రేపు బీ ఫాంలకు ఎన్ని కోట్లు వసూలు చేస్తుందోనని, అవినీతికి అలవాటు పడిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే తెలంగాణను అమ్మేయడం ఖాయమన్నారు. ఓటుకు నోటులో జైలు పాలైన వారికి రాష్ట్రం అప్పగిస్తే అంధకారమవుతుందని, కాంగ్రెస్ ఎన్ని హామీలిచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రజలను అన్ని విధాలా సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అక్కున చేర్చుకుందని, సీఎం కేసీఆర్ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్నారని,కేసీఆర్ వెంటే ఉన్న ప్రజలు మూడోసారి బీఆర్ఎస్ ను గెలిపించడం ఖాయమన్నారు.

'విరల్ ఆస్పత్రిని సీజ్ చేసి డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన విరల్ ఆస్పత్రి డాక్టర్ విరల్‌బాబు ఇచ్చిన వైద్యం వికటించి తన కూతురు శివ సాయి భవాని మృతి చెందిందని కట్ట వెంకటేశం విజయ రాణి దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తన కూతురు మరణానికి కారమైన డాక్టర్ విరల్‌బాబుపై చర్యలు తీసుకొని ఆస్పత్రిని సీజ్ చేయాలని సంబంధిత అధికారులను కోరారు. జులై 6న తన కూతురుకు జ్వరం వస్తే నల్లగొండ పట్టణంలోని విరల్ ఆస్పత్రికి తీసుకెళ్లామని పేర్కొన్నారు.డాక్టర్ విరల్ బాబు పరీక్షించి ఐదు రోజులకు నాలుగు రకాల మందులను రాసి పంపించారు. జ్వరం తగ్గకపోవడంతో మళ్లీ ఆస్పత్రికి తీసుకురాగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించి డెంగ్యూ జ్వరం అంటూ ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని రకరకాల మందులను, ఇంజక్షన్ ఇచ్చారని పేర్కొన్నారు. ఆ తర్వాత శరీరంపై బొబ్బలు వచ్చి నల్ల బడి, నోరు పెచ్చరిల్లి మాట్లాడలేని పరిస్థితి ఉండడంతో డాక్టర్‌ను సంప్రదించగా తగ్గిపోతుందని చెప్పాడని వివరించారు. తమ కూతురు పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో రాత్రి హైదరాబాదులోని మలక్‌పేట యశోద హాస్పిటల్‌కు తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆస్పత్రిలో చేరిన తర్వాత తమ కూతురు పరిస్థితి సీరియస్‌గా ఉందని వెంటిలేటర్ ద్వారా చికిత్స నిర్వహించినప్పటికీ వైద్యానికి పేషెంట్ బాడీ సహకరించకపోవడంతో జూలై 12న బయాప్సి టెస్ట్‌కు పంపగా వారి రిపోర్టు ప్రకారం డాక్టర్ విరల్‌బాబు నిర్లక్ష్యపు చికిత్స కారణంగానే వైద్యం వికటించిందని వైద్యులు చెప్పారని ఆరోపించారు. చికిత్స జరుగుతుండగా జూలై 14 వ తేదీ రాత్రి 12 గంటలకు తన కూతురు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారన్నారు. అన్ని రకాల టెస్టులు నిర్వహించి ఆ తర్వాత చికిత్స అందిస్తున్నామని చెప్పి చివరకు సీరియస్‌గా ఉందని డాక్టర్ విరల్ బాబు హైదరాబాదుకు ఆదరాబాదరగా పంపించారని తెలిపారు. నిర్లక్ష్యంగా వైద్యం చేసి వైద్యం వికటించడంతోనే తన కూతురు మృతి చెందిందని పేర్కొన్నారు. దీనికి కారణమైన డాక్టర్ విరల్ బాబుపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే మంత్రి హరీశ్‌రావుకు, సంబంధిత వైద్యశాఖ అధికారులను, డీజీపీ, ఎస్పీని కలసి వినతి పత్రం అందజేశారు. తన కూతురు శవానికి పోస్టుమార్టం నిర్వహించి మృతికి కారణమైన డాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు హాస్పిటల్‌ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. తమలాగా మరెవరికి అన్యాయం జరగకూడదని కోరారు.

ఓటు ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం అవసరం

● రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఓటు ప్రాముఖ్యత పై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి రానున్న ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల పరిధిలో ఓటరు నమోదు, పోలింగ్ శాతం పెంచే దిశగా అవగాహన కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్అవుట్ పెంచేందుకు అనుసరించే ప్రణాళిక, చేపట్టే కార్యక్రమాల పై నివేదిక సమర్పించాలని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. విద్యా సంస్థల్లో ఎలక్టోరల్ క్లబ్ ల ఏర్పాటు, నూతన ఓటరు నమోదుతో పాటు వినియోగించేలా విస్తృత ప్రచార కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితాలో లింగ నిష్పత్తి గమనించి తక్కువ ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా నమోదు చేసిన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని అన్నారు. జిల్లాలో ట్రాన్స్ జెండర్ ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,జడ్.పి.సి. ఈ. ఓ.ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎన్నికల విభాగం డి.టి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం హరిజనపురం చెందిన 100మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి, ఉజ్జిని నరేందర్ రావు, సర్పంచ్ దామర సత్యవతి, వర్కాల గ్రామ సర్పంచ్ వింజమూరి రవి, అండేకార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామానికి చెందిన డాక్టర్ పెరంబుదూరు శ్రీరంగాచార్య తండ్రి జ్ఞాపకార్థం ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి ఇమ్మడపాక రూపేష్, ద్వితీయ బహుమతి పందిరి సాయి చరణ్, తృతీయ బహుమతి జూకటి శ్రీజలకు ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున రూ. 15000 ప్రోత్సాహక నగదు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరంగాచార్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరి పేదరికం జయించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అండాలు, ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండాలు, గ్రామ కార్యదర్శి శంకరయ్య, ఏపీఓ రమణయ్య, స్థానికులు డాక్టర్ టంగుటూరి సైదులు, యానాల శ్రీనివాసరెడ్డి, ఇమ్మడపాక వెంకన్న, జిల్లా కిరణ్, గంట అంజయ్య పాల్గొన్నారు.

వృద్ధురాలికి వన్ ఛాలెంజ్ అండ

సాయంగా రూ.25వేలు అందజేత

వన్ ఛాలెంజ్ వ్యవస్థాపకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు

అసలే వృద్ధాప్యం ఆపై ఆమెకు ఆసరాగా నిలవాల్సిన కొడుకులు ఇద్దరు మరణించారు. మనవడు కూడా దూరమయ్యాడు. తోడుగా ఉండాల్సిన కోడలు కన్న బిడ్డను వదిలి వెళ్ళిపోయింది. ఇపుడు మనవరాలు పోషణ భారం ఆ వృద్ధురాలిపై పడింది. రెక్కాడితే గాని డొక్కాడని ఆకుటుంబానికి కూలిచేస్తే నే కుటుంబం గడిచే పరిస్థితి. విషయం తెలుసుకున్న వన్ ఛాలెంజ్ వ్యవస్థాపకులు డిఎస్పీ నూకల వేణుగోపాల్ రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. తక్షణ సహాయంగా 25వేల రూపాయలు అందజేశారు. నిడమనూరు కు చెందిన సింగి రాజమౌళి భాగ్యమ్మలకు ఇద్దరు కొడుకులు ఐదేళ్ల క్రితం భర్త అనారోగ్యంతో మరణించగా నాలుగేళ్ళ క్రితం చిన్న కొడుకు శివ ఓ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మూడేళ్ళ క్రితం పెద్దకొడుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇలా వరుసగా ఏడాదికోసారి మరణాలు ఆ వృద్ధురాలిని మానసికంగా కుంగేలా చేసాయి. ఉన్న ఇద్దరు మనవరాలు మనవడిని చూసుకొని కూలి చేస్తూ ఆవృద్ధురాలు జీవనం సాగిస్తుండగా గత ఏడాది మనవడు కూడా మరణించడం అండగా ఉండాల్సిన కోడలు వదిలి వెళ్లడంతో ఆ వృద్ధురాలికి మరింత కష్టాలు పెరిగాయి. మనవరాలి జీవనం కోసం వృద్ధురాలు కూలి చేసి కుటుంబాన్ని పోషిస్తోంది. అసలే వృద్ధాప్యం కూలి చేస్తేనే వారికి పూటగడిచే పరిస్థితి. కుటుంబ దయనీయ పరిస్థితి తెల్సుకున్న వన్ ఛాలెంజ్ వ్యవస్థాపకులు డిఎస్పి నూకల వేణుగోపాల్ రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. చిన్నారి చదువు విషయంపై ఆరా తీశారు. వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. తక్షణ సహాయంగా 25 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందేలా చేసారు. ఈసందర్భంగా డిఎస్పీ నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నిడమనూరుకు చెందిన భాగ్యమ్మ పరిస్థితి నా దృష్టికి వచ్చింది. 5 ఏళ్లగా ఏడాదికొక్కరు కుటుంబాన్ని వీడారు. పోషించాల్సిన కొడుకులను కోల్పోయిన ఆవృద్ధురాలు పరిస్థితి దయనీయంగా ఉందని తెలిసి ఆకుటుంబానికి అండగా నిలవడానికి నిర్ణయించామని డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. తక్షణ సహాయంగా 25 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందేలా చేసాం. సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలన్నది మా సంకల్పం వన్ ఛాలెంజ్ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని డిఎస్పీ నూకల వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మండల కో ఆప్షన్ సభ్యులు సలీం గజ్జి శ్రీనివాస్ యాదవ్ జంపుల రవి ఉన్నం ఈశ్వర్ పగిళ్ల శివ మహేందర్ గోవర్ధన చారి శేఖర్ ధనుష్, చాంద్ పాష తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ అవిశ్వాసంపై స్టే

నవతెలంగాణ-చండూరు

స్థానిక ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్‌కు నేడు నిర్వహించే అవిశ్వాసం నుండి ఊరట లభించింది. తనపై అవిశ్వాసం జరపకుండా హైకోర్టు నుండి స్టే తెచ్చుకున్నారు. మండలంలో మొత్తం 11 మంది ఎంపీటీసీలు ఉన్నారు. ఒక్కు ఎంపీటీసీ మరణించడంతో ఖాళీ ఏర్పడింది. మిగతా పది ఎంపీటీసీల్లో ఒక్కరు ఎంపీపీ పల్లె కళ్యాణి కాగా మిగత పది మంది ఎంపిటిసిల్లో ఆరుగురు బీఆర్ఎస్ పార్టీకి చెందినవారు, ముగ్గురు బీజేపీకి చెందినవారు ఉన్నారు. వీరంతా ఎంపీపీపై అవిశ్వాసం ప్రకటిస్తూ నల్లగొండ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. అవిశ్వాసంపై ఆర్డీఓ నేడు 17 వతేదిన ఓటింగ్ నిర్వహించాల్సి ఉంది. కానీ ఎంపీపీ పల్లె కళ్యాణి హైకోర్టు నుండి స్టే తెచ్చుకోవడంతో అవిశ్వాసం పెట్టె ఆవకాశం లేకుండా పోయింది.

గ్రామపంచాయతీ ఏర్పాటు పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



మండలంలోని నెల్లికల్ గ్రామపంచాయతీ ఆవాస గ్రామాలైన చెంచుతండా, మూలతాండను కలిపి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసినందుకు ఆ గ్రామ ప్రజలు సీఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపి గ్రామపంచాయతీగా ఏర్పడేందుకు సహకరించినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే నోముల భగత్‌ను కలిసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెంచువాని తండా గ్రామ పంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతవత్ బాలు, జాటావత్ మున్నా జాటావత్ బాలు, శంకర్, లక్ష్మ, చందు, పంతు వీరితోపాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, ఎంపీటీసీలు సుజాత పాండునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, పెద్దిరాజు, రమేష్‌నాయక్, కార్తీక్, జాటావత్ పాండు, ఎస్.బాలు, రవీందర్, ఈశ్వర్, సితియా, భోజ్యా హరి తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని 96-97 పదవ తరగతి బ్యాచ్ సంబంధించిన విద్యార్థి కర్ర లింగస్వామి అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు అతనిని కలిసి రూ.47,300 ఆర్థిక సాయం అందజేశారు. తనతో పాటు చదువుకున్న లింగస్వామి ఆరోగ్యం కోసం ఎమ్మెల్యేతో మాట్లాడి ఎల్ఓసి ఇప్పించుటకు తన వంతు కృషి చేస్తానని సీటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం లింగస్వామి, పోకల కరుణాకర్, పిట్ల దుర్గయ్య, జిట్ట మల్లేశం, ఏనుగు రవీందర్‌రెడ్డి, రాధారపు వెంకన్న, ఎస్.కే.మోబిన్, చేపూరి రవీందర్‌రెడ్డి, జి.మహేందర్‌రెడ్డి, గండమల్ల శంకర్, వల్లపు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో కార్మికశాఖ ఆదేశానుసారం సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న మాట్లాడుతూ లేబర్ కార్డు కలిగిన వారికి 18 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందజేస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. లేబర్ కార్డు లేని వారు కార్మికశాఖ ద్వారా కార్డు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్, జిల్లా కోఆర్డినేటర్ చిరుమర్తి శ్రీనయ్య, జిల్లా క్యాంపు కోఆర్డినేటర్ బండారు శంకరయ్య, మాజీ వార్డ్ మెంబర్ పసునూరి లక్ష్మి సైదులు, కొల్లు నరసయ్యగౌడ్, ఆలకుంట్ల యాదగిరి, అంబటి ఎల్లేష్, మట్టయ్య పుట్ట రాములు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావంతో ఆలయాల అభివృద్ధి

నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్యాత్మిక భావంతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని ధూప దీప నైవేద్య సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెన్నా మోహన్ శర్మ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంట ఉపేంద్ర శర్మ తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వేణుగోపాల చారి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక ఉమ్మడి జిల్లా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ మావేటి వీరభద్ర శర్మ, డిడిఎన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ సతీష్ శర్మ వెల్ఫేర్ బోర్డు సభ్యులు జె నారాయణస్వామి, బిఆర్ఎస్ నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు, పి. సదానందం, శంకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సంవత్సరం విద్యార్థుల ఆట పోటీల ఖర్చు నేనే భరిస్తా

ఏడు దొడ్ల రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రతి సంవత్సరం మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించే ఆట పోటీల ఖర్చు తనే భరిస్తానని నాంపల్లి రైతుబంధు సమితి కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తన సొంత ఖర్చులతో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తను ఈ పాఠశాల పూర్వ విద్యార్థినని తనకు పాఠశాల మీదున్న మమకారంతో ఈ కార్యక్రమం చేపడుతున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పాఠశాల మొదటి స్థానం సాధించిన విద్యార్థికి 10116, రెండో స్థానం సాధించిన విద్యార్థికి 5116, మూడో స్థానం సాధించిన విద్యార్థికి 2116 రూపాయల నగదు బహుమతి అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం, పూర్వ విద్యార్థులైన స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్య,స్వామి రావు, బిన్నిదాస్,మిర్యాల బోస్, మిర్యాల రఘురాములు, సిలివేరు పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి

నవతెలంగాణ-వేములపల్లి

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున మండలంలోని శెట్టిపాలెం సమీపంలో అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై చోటుచేసుకుంది. మిర్యాలగూడ నుండి నల్గొండ వెళ్తున్న హైవే రోడ్డు పై గుర్తు తెలియని మహిళ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించింది. మోహము గుర్తుపట్టే విధంగా లేదని పోలీసులు తెలిపారు. మహిళ వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు ఉండవచ్చున్నారు. వంకాయ మరియు ఎరుపు రంగు చీర, తెలుపు, ఎరుపు రంగు జాకెట్ ధరించిందని పేర్కొన్నారు. ఎరుపు, నలుపు రంగు చున్ని మొఖానికి కొట్టుకొని ఉన్నది. కుడి చేతి మీద శ్రీ, త్రిశూలం పచ్చబొట్టు కలిగి ఉంది. కుడి చేయి ఉంగరం వేలుకి వినాయకుడు బొమ్మ ఉన్న ఉంగరం, కాళ్లకి మెట్టెలు, పట్టీలు ఉన్నాయన్నారు. మహిళను గుర్తు పట్టిన వారు 8712670190, 8712670151 నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతిని బుధవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, చింత ముత్యాలావు వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి, ప్రజల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడి ఆయన ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరాచారి, కొండ భవాని ప్రసాద్, భోగరి అనిల్కుమార్, పోతేపాక లింగస్వామి, అయితరాజు సిద్దు, గడ్డం మహేష్, కంకణాల నాగిరెడ్డి, పెరిక మునికుమార్, పకీర మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మండల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మునుగోడు



సీఐటీయూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మునుగోడు మండల కమిటీ ఎన్నికను బుధవారం సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు సమక్షంలో మండల అధ్యక్షుడి మండల కేంద్రానికి చెందిన రెడ్డిమల్ల యాదగిరిని, మండలంలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన ఎర్రగోని లింగయ్యను మండల కార్యదర్శిగా మండల సమీక్ష సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా కొప్పోలు లింగయ్య, ఎర్ర అరుణ, మేడి సుజాత, సహాయ కార్యదర్శులు కే.లక్ష్మయ్య, ఎస్.అండాలు, కోశాధికారిగా నూకల పెద్దమ్మ, నందిపాటి జలంధర్ మండల కమిటీ సభ్యులుగా గుండ్ల ఈశ్వరయ్య, గాదె లక్ష్మి, కొండోజు సత్యనారాయణ, జీడిమడ్ల దశరథ, వంపు యాదయ్య, బుడగపాక లింగస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గురుకుల కళాశాలలో 'వీరోన్ కా వందన్'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా వీరోన్ కా వందన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్స్ ఆర్మీ పర్సన్ దేవులపల్లి రామచంద్రయ్య హాజరై ఆర్మీలో చేరడానికి తనకు స్ఫూర్తినిచ్చిన విషయాలను గుర్తుచేసుకుంటూ దేశభద్రత కోసం ఆర్మీలో 18 సంవత్సరాలు పనిచేసినప్పటి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కే.సుల్తానా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరవీరులందరిని గుర్తుచేసుకుంటూ నివాళులర్పించారు. అనంతరం దేవులపల్లి రామచంద్రయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎకనామిక్స్ సాధ్యాపకులు డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.హిమజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎ.మణెమ్మ, వై.అర్చన, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యావిధానం రద్దుకై పోరాడుదాం

నవతెలంగాణ-దామరచర్ల

76 వ స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకున్న వేళ, మోదీ ప్రభుత్వం తీసుకుని వస్తున్న నూతన జాతీయ విద్యా విధానంపై స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థులు పోరాడాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పాపానాయక్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోర్ర సైదానాయక్ కోరారు. దామరచర్లలో బుధవారం జరిగిన ఎస్ఎఫ్ఐ మండల మహాసభలో వారు మాట్లాడారు. నేడు దేశంలో ఎవరికి స్వేచ్ఛ లేకుండా పోయిందని ఎవరైనా బిజెపి ప్రభుత్వాని ప్రశ్నిస్తే దేశద్రోహం పేరుతో జైళ్ళకు పంపుతున్నారని అన్నారు. జిల్లాలో విభజన హామీల మేరకు ఇక్కడ ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఉపకార వేతనాలు వాటాను కూడా తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో నూతన మండల కమిటీని 15 మందితో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా నిఖిల్ యాదవ్, వీరన్న నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు దయానంద్, ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు జగన్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మశాలియులకు చట్ట సభల్లో అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-చండూర్

పద్మశాలియులకు చట్ట సభల్లో అవకాశం, చేనేత కార్మికుల ఉపాధి అవకాశాలు కల్పించాలని పలువురు చేనేత కార్మికులు కోరారు. చేనేత పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన చేనేత కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం చండూర్ మున్సిపాలిటీలోని భారతి చంద్ర గార్డెన్స్‌లో చేనేత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవ సమితి కన్వీనర్ రాపోలు ప్రభాకర్ అధ్యక్షతన చేపట్టిన ఈ సమ్మేళనంలో పలువురు నాయకులు మాట్లాడారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్, బొల్ల శివశంకర్, పున్న కైలాష్ నేత, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, చండూరు మున్సిపల్ కౌన్సిలర్లు కోడి వెంకన్న, చిలుకూరి రాధిక శ్రీనివాసులు, గుంటి వెంకటేశం, మాజీ సర్పంచులు కల్మికొండ పరిజాత జనార్దన్, కోడి గిరిబాబు, జూలూరు ఆంజనేయులు, రాపోలు నారాయణ, తిరందాసు శీను తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుదారులందరికీ ఇండ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ- చివ్వేంల

సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా 20000 పై చిలుకు గృహలక్ష్మి కింద ఇల్లు లేని పేదలు దరఖాస్తు చేసుకున్నారని, అర్హులైన వారందరికీ ఇండ్లుమంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూకేవలం నియోజకవర్గానికి 3వేల ఇండ్లు ప్రభుత్వ మంజూరు చేస్తుందని అవి ఏ మూలకు సరిపోవని అర్హులైన అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రకటించిన విధంగా ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇచ్చి వారికి కూడా ఇండ్లు మంజూరు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ముందు

నవతెలంగాణ -చివ్వేంల

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ ముందుంటుందని టీఎస్ యూటీఎఫ్ సూర్యాపేట జిల్లాశాఖ కార్యదర్శి బండి పాపిరెడ్డి, మండలశాఖ అధ్యక్షులు దురుసోజు శ్రీనివాసాచారి అన్నారు.బుధవారం మండలంలోని వస్రాం తండ,దురాజ్ పల్లి , వల్లభాపురం,ఉండ్రుగొండ, గుంపుల, తుల్జారావుపేట, తిరుమలగిరి,మోదిన్ పురం , తిమ్మాపురం, రాంకోటి తండ,ఖాసింపేట,చందుపట్ల పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. పి ఆర్ సి వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సైదా,ఉపాధ్యక్షులు యాదయ్య, శంకర్,శ్రీనివాస రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ దైదనే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలి

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం వెలిమినేడు, బొంగోని చెర్వు, పిట్టంపల్లి, పేరిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో బుధవారం వెలిమినేడు లోని శివం గార్డెన్ లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాబోయే ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల, కార్యకర్తల అభీష్టం మేరకు ఇవ్వాలని తీర్మానం చేస్తూ 5 సంవత్సరాల నుండి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ..నిత్యం ప్రజల్లోనే ఉంటూ పేదలకు , కార్యకర్తలకు ఆర్థిక సహాయం చేస్తూ పార్టీ కార్యక్రమాలు చేస్తు పార్టీ నుంచి బలోపేతం చేసిన దైద రవీందర్‌కు నకిరేకల్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించి , కాంగ్రెస్ యం.ఎల్.ఏ అభ్యర్థిగా ప్రకటించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బొంగోని చెర్వు గ్రామ సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి వెంకట్ రెడ్డి , వెలిమినేడు గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి , చీమల వీరేశం , మేడి కృష్ణ , అంది రాములు , పేరిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జినుకుంట్ల నాగరాజు, అంది లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

'సెల్ టవర్ నిర్మాణాన్ని తొలగించాలి'

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో ప్రజల అనుమతి లేకుండా జనావాసాల మధ్య అక్రమంగా నిర్మిస్తున్నటువంటి సెల్ టవర్ నిర్మాణాన్ని తొలగించాలని గ్రామానికి చెందిన యువకులు బుధవారం సెల్ టవర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ గ్రామంలో ఇండ్ల ప్రక్కన ప్రజల అనుమతి లేకుండా సెల్ టవర్ ను నిర్మించడం వలన గర్భిణీలకు, చిన్న పిల్లలకు, వృద్ధులకు రేడియేషన్ ప్రభావంతో క్యాన్సర్, గుండె జబ్బులు,ఇతర వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని వెంటనే సంబంధిత అధికారులు సెల్ టవర్ నిర్మాణం పనులను అడ్డుకొని తొలగించాలని డిమాండ్ చేశారు ఊరికి దూరంగా మాత్రమే సెల్ టవర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు నిరసన వ్యక్తం చేసిన వారిలో నరసింహ, అనిల్, శంకర్, శ్రీశైలం, కోటేష్, పరమేష్, లక్ష్మణ్, గణేష్ ,జాఫర్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎడ పెడ కరెంట్ ట్రిప్‌పై వినతి

నివారించకపోతే ఆందోళన చేస్తాం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెంలో గల విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఎడాపెడా విద్యుత్ ట్రిప్ అవుతుండడంతో సరఫరా ఆగిపోయి రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ ప్రజలు మలోత్ దశరథ నాయక్, విజయ్ నాయక్, బాలాజీ లు బుధవారం మిర్యాలగూడలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి 20 సార్లకుపైగా విద్యుత్ రాత్రంతా సరఫరా నిలిచిపోవడంతో దోమల బారిన పడి ప్రజలు అవస్థలు పడుతున్నమని చెప్పారు. తాత్కాలికంగా ట్రిప్ అయినా వాటిని కూడా సరి చేయలేకపోతున్నారని దాంతో ప్రజలు రాత్రుల్లో ఇబ్బంది పడాల్సి వస్తుందని వాపోయారు. పలుమార్లు సబ్ స్టేషన్‌లో సంప్రదించినప్పటికీ పట్టించుకోవడం లేదని చెప్పారు. ఈ విషయమై విద్యుత్ డిఈకి వినతి పత్రం ఇచ్చామని భవిష్యత్తులో నివారణ చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, యాదగిరి, నరేష్, తదితరులు ఉన్నారు.

మద్యం మత్తులో మున్సిపల్ చెత్త ట్రాక్టర్ డ్రైవర్ హల్చల్

నవతెలంగాణ-చండూర్

స్థానిక మున్సిపల్ కేంద్రంలో మద్యం మత్తులో చెత్త ట్రాక్టర్ డ్రైవర్ హల్చల్ చేశాడు. బుధవారం పట్టణంలో చెత్త సతసేకరించుకుని తిరిగి చౌరస్తా మీదుగా వెళుతున్న క్రమంలో తల ఊగుతూ డ్రైవింగ్ చేస్తు, ఎదురుగా వాహనాలు వస్తున్న చూడకుండా డ్రైవింగ్ చేస్తున్నడంతో, సీట్లోనే నిద్రపోతున్నాడని స్థానికులు చూసి డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని గుర్తించి వెంటనే స్థానికులు అప్రమత్తమై డ్రైవర్‌ను కిందికి దింపారు. దీంతో మరొక డ్రైవర్ ద్వారా మున్సిపల్ ఆఫీస్‌కు తరలించారు. దీంతో సాయంత్రం వేళలో ప్రమాదం తప్పినట్లు మున్సిపల్ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కమిషనర్ ఖజాయిముద్దీన్ వివరణ అడగ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్‌కు నోటీసు జారీ చేసినట్లు, అతనిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

పుస్తక ప్రదర్శనశాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన నవతెలంగాణ పబ్లికేషన్స్ వారి పుస్తక ప్రదర్శనశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు రఘువరన్ ఒక ప్రకటనలో బుధవారం తెలియజే శారు. పుస్తక ప్రదర్శనశాలలో అనేకమంది పోరాటయోధుల చరిత్రలు, జీవిత కథలు, సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు అనేకం ఉన్నాయని తెలియజేశారు. తక్కువ ధరలకు మంచి పుస్తకాలను అందిస్తున్నామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ పుస్తక ప్రదర్శనశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ ఓబీసీ సెల్ మిర్యాలగూడ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ వేములపల్లి మండలానికి చెందిన నాగవెల్లి కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఓబీసీ సెల్ శ్రేణులంతా పార్టీ పటిష్టత కోసం పని చేయాలని సూచించారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో క్రియాశీలకంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఉమ్మడి రాష్ట్రాల బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి, వేములపల్లి గ్రామ మాజీ సర్పంచులు నాగవెల్లి మధు, రేగట్టి రవీందర్‌రెడ్డి, వేములపల్లి మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, వేములపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టల (పెద్ద) వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఎఫ్‌తో కలిసి ఎంసీపీఐ(యూ) ఎన్నికల్లో పోటీ

ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యమయంగా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) ఎంసీపీఐ(యూ) సంపూర్ణ అవగాహనతో పని చేయనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలిపారు. బుధవారం నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం ధీరావత్ మోహన్‌నాయక్ అధ్యక్షతన మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో నిర్వహించారు. ఈ సమావేశంలో గాదగోని రవి హాజరై మాట్లాడుతూ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో బీఎల్ఎఫ్‌తో కలిసి ఎంసీపీఐ(యూ) అభ్యర్థులు పోటీ చేస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే కొందరు తమ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు సంప్రదిస్తున్నారని తెలిపారు. బలమైన అభ్యర్థులకే ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు కేటాయిస్తామన్నారు. ఈ దేశంలో కమ్యూనిస్టులు అందర్నీ విలీనం చేసేందుకు కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సీసీసీ) ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు కాశి గోపి ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ సభ్యులు జ్యోతి, భరత్, ఆశీర్వాదం, వీరన్న, కిరణ్ , ఆమని, మారయ్య పాల్గొన్నారు.

నకిలీ ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌లతో అప్రమత్తంగా ఉండాలి

జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నకిలీ ఫుడ్ ఇన్స్పెక్టర్‌ల పై అప్రమత్తంగా ఉండాలని జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఒకరు నల్గొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ ఫుడ్ ఇన్స్పెక్టర్, కమిషనర్ , పోలీస్ డిపార్ట్మెంట్ అంటూ వివిధ రకాలుగా పరిచయం చేసుకొని 9311679167 నెంబర్‌తో జయప్రకాష్ రెడ్డి పేరుతో ఫోన్ కాల్స్ చేస్తూ మీ వ్యాపారాలు సీజ్ చేస్తాం అంటూ భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పలువురు వ్యాపారులు తన దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. కావున ఎవరు కూడా ఫుడ్ ఇన్స్పెక్టర్ అని చెప్పి డబ్బులు డిమాండ్ చేస్తే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని వ్యాపారులకు సూచించారు. ఎవరైనా వ్యాపారులు అటువంటి నకిలీ వ్యక్తులను నమ్మి డబ్బులు పంపించినట్లయితే వారి మీద కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నవతెలంగాణ

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -రామన్నపేట



స్థానిక 50 పడగల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి రూ.5కోట్లా75 లక్షలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే లింగయ్య చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మార్కెట్ వైస్ చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్, సర్పంచులు గుత్తా నరసింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ఉప్పు ప్రకాష్, కోళ్ల స్వామి, ఎంపీటీసీలు గొరిగి నరసింహ, ఎండి అమీర్, నాయకులు పున్న జగన్మోహన్, నీల దయాకర్, బందెల రాములు, బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, పున్న వెంకటేశం, రామిణి రమేష్, బొడ్డు అల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 500 స్టీల్ గ్లాసుల పంపిణీ

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు 500 స్టీల్ గ్లాసులు బీఆర్ఎస్ యువజన నాయకులు ఆలేటి .అనిల్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి. శంకరయ్య , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ,ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్ , జిల్లా ఆర్టిఏ నెంబర్ పంతం. కృష్ణ , ప్రధాన ఉపాధ్యాయులు ఎస్. సూర్యనారాయణ, మార్కెట్ డైరెక్టర్, వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్ , పూల శ్రవణ్ , దయ్యాల సంపత్ , బింగి. గణేష్ , ప్రశాంత్, అరుణ ,విద్యార్థులు పాల్గొన్నారు.

బండరాళ్ల మధ్య పడి వ్యక్తి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ప్రమాదవశాత్తు రెండు బండరాళ్ల మధ్యన జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని వెంకంబాయి తండాలో చోటు చేసుకుందని ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు.వెంకంభావి తండాకు చెందిన రమావత్ శ్రీను మంగళవారం గొడ్డలి కామ చెట్లు కొట్టడానికి తండా పక్కనే వున్న అడవిలోకి వెళ్ళాడు.రాత్రి ఐన ఇంటికి తిరిగి రాకపోవడం తో బంధువులు గ్రామస్తులతో కలిసి బుధవారం అడవిలో వెతికారు మృతుడు శ్రీను రెండు బండల రాళ్ల మధ్యన ఇరుకుకొని చనిపోయి వున్నాడు.శ్రీను కట్టెలు కొడుతూ పెద్ద గుండు పైనుండి జారి కింద పడటంతో బలమైన దెబ్బ తగలడంతో అక్కడికి అక్కడే చనిపోయినట్లు గమనించారు.మృతుడు శ్రీను తమ్ముడు రమేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎజాజ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- ఆలేరుటౌన్

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ. ఎజాజ్ జన్మదిన వేడుకలను బుధవారం ఆ పార్టీ కార్యాలయం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బీర్ల ఐలయ్య , జిల్లా అధ్యక్షులు అండం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నిర్వహించారు. శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు, యాదగిరిగుట్ట ఎంపీపీ లు గంధ మల్ల అశోక్, చీర శ్రీశైలం , ఆలేరు, పి ఏసిఎస్ డైరెక్టర్ కె సాగర్ రెడ్డి, మాజీ ఎంపి టిసి, ఎండి.జైనోద్దీన్ , కానుక. బాలరాజు , నీలం వెంకటస్వామి , వల్లెపు ఉపలయ్య, బిసా కిరణ్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ ఉద్యమ నాయకురాలు, ఆలేరు శాసన సభ్యురాలు , ప్రభుత్వ విప్ , గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణంలోని శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో సరాబు సంతోష్ ,బీజని బాలరాజ్ ,బీజని మధు ,కూతాటి అంజన్ కుమార్ లు ప్రత్యేక పూజలు జరిపి ,భక్తులకు అన్నదానం చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే-బీర్ల

నవతెలంగాణ-రాజాపేట

ప్రజాసంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని పుట్టగూడెం తాండలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని బీర్ల ఐలయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,మండల అధ్యక్షుడు,ఎంపిటిసిలు,సర్పంచులు,సీనియర్ నాయకులు,అన్ని విభాగాల అధ్యక్షులు,ప్రజలు పెద్దఎతున్న హాజరయ్యారు. ముందుగా తండాలో పర్యటించి తండా వాసుల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఫామ్ హౌస్ లో గాఢ నిద్రలో పడుకున్న కేసీఆర్ ఎలక్షన్లు వస్తున్నాయనే ఓటమి భయంతో ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇస్తున్నాడని,,కెసిఆర్ ఈసారి ఎన్ని డ్రామాలు వేసిన తెలంగాణ ప్రజలు కేసీఆర్ జిమ్మిక్కులను తిప్పి కొడతారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు..13 లక్షల ఎకరాలకు పోడు భూముల పట్టాలు ఇవ్వలేదన్నారు.భూమి లేని గిరిజనులకు 3 ఎకరాల భూమి ఇస్తానని మోసం చేసిన కేసిఆర్ అన్నారు.గిరిజన విశ్వవిద్యాలయం తేవడంలో కేసీఆర్ విఫలం అయ్యిండని తెలిపారు. అనంతరం తండా వాసులతో కలసి సహపంక్తి భోజనం చేశారు.రాత్రి తండాలో కలియతిరిగి అక్కడనే బస చేశారు.పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ఐలయ్య తో మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండు సైతాన్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- దక్షిణాదిన బీజేపీ రాజకీయాలు నడవవు
- భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్ మానే

నవతెలంగాణ - భువనగిరి

కర్ణాటక రాష్ట్రంలో ఒక సైతాను మాత్రమే ఉంటే దాన్ని ఓడించామని తెలంగాణలో మాత్రం రెండు సైతానులు ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సెగ్మెంట్ ఇన్‌చార్జ్ కర్ణాటక ఎమ్మెల్యే శ్రీనివాస్ మానే తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సాయి కన్వెన్షన్ హాల్లో డీసీసీ అధ్యక్షులు అన్నెం సంజీవరెడ్డి అధ్యక్షతన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మానే మాట్లాడారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు చివరి అవకాశం అని భావిస్తూ ముందుకు పోవాలన్నారు. ఇప్పుడు అధికారంలోకి రాకపోతే పేద ప్రజలకు మనం మేలు చేయలేమని తెలిపారు. రాహుల్ గాంధీ జూడో యాత్ర సందర్భంగా ఏ విధంగా జోష్ గా ఉన్నారో ఆ మాదిరిగానే ఉండి 9 ఏండ్ల కేసీఆర్ బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు జరిగిన నష్టాన్ని అర్థమయ్యేటట్లు చెప్పాలన్నారు. బీజేపీ ఆటలు దక్షిణాది రాష్ట్రాల్లో కొనసాగవన్నారు.ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక ఎంపీ ఏడు అసెంబ్లీ స్థానాలను గెలుచుకోవాలని కోరారు. నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యే పోటీ చేసేవారు నుండి అధిష్టానం దరఖాస్తుల స్వీకరణ గురువారం నుండి చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవరినైతే ఎంపిక చేస్తారో వారిని గెలిపించుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఏడు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఆశావాహులు బీర్ల ఐలయ్య, బీరెడ్డిఅయోధ్య రెడ్డి, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, బంద్రు శోభారాణి, పాల్వాయి స్రవంతి, పోత్నక్ ప్రమోద్ కుమార్, కుడుదుల నగేష్, తంగళ్ళపల్లి రవికుమార్, రామాంజనేయులు గౌడ్, రాపోలు జయప్రకాష్ ఎల్లంల సంజీవరెడ్డి, బర్రె జహంగీర్ మాట్లాడారు.



సన్మానాల సభ

కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం స్థాయి సమావేశం సన్మానాల సభగా బల ప్రదర్శన సభగా మారిపోయింది. ఎవరికి వారే యమునా తీరుగా వ్యవహరించారు, వేదిక మీద ముఖ్య నాయకులతో పాటు పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు పెద్ద ఎత్తున వచ్చి నిలబడ్డారు, పట్టణంలోని సాయి కన్వెన్షన్ ఆవరణలో, పట్టణంలోని ప్రధాన రహదారి పై పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఆశావాహులు కార్యకర్తల తో బల ప్రదర్శనకు దిగారు. కోమటిరెడ్డి కి జై జై అంటూ టికెట్ ఆశావాహులు కార్యకర్తలతో కలిసి నినాదాలు చేశారు. పరిశీలనకు వచ్చిన ఇన్‌చార్జి శ్రీనివాస్ మానేకు అడ్డంగా నిలబడ్డారు. ఈ సమావేశంలో నాయకులు రానున్న ఎన్నికల్లో ఎలా పని చేయాలి కమిటీలు ఎలా వేయాలి అనే విషయం చెప్పడానికి వచ్చానని పలుమార్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. వేదిక మీద మాట్లాడుతున్న వ్యక్తి చుట్టూ నిలబడి ఏం మాట్లాడుతున్నాడో అర్థం కాకుండా కనబడకుండా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలోని రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడుతుంటే మరోవైపు నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున శ్రీనివాస్ మానేను కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శాలువాలతో సన్మానిస్తూ ఫొటోలు దిగడానికి ఎగబడ్డారు. ఎవరు ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు కార్యకర్తలు చాలామంది దొరుకుతాహంతో వెళ్లిపోయారు. క్రమశిక్షణ కొరవడం స్పష్టంగా కనబడ్డది. సరైన సౌకర్యాలు లేకపోవడంతో భోజనాల వద్ద మొత్తం గడిబిడిగా మారిపోయింది.



ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-గుండాల

మండలంలోని తుర్కలషాపురం గ్రామం నుండి బండకొత్తపల్లి వెళ్లే దారిలో బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ: 3.5 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చిత్ర పటానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా తుర్కలశాపురం నుంచి వయా బంజర్ బావి మీదిగా బండకొత్తపల్లి గ్రామానికి వెళ్లే దారి మధ్యలో గల బిక్కేరు వాగు దాటాలంటే ప్రజలు నానా అవస్తలు పడేవారని అన్నారు.ఈసమస్య పరిష్కారానికి బీఆర్ఎస్ నాయకులు,ప్రజలు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లనే బ్రిడ్జి నిర్మాణానికి సుమారుగా రూ :3.5 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ,వచ్చే ఎన్నికల్లో పార్టీల తారతమ్యం లేకుండా అత్యధికంగా ఓట్లు వేసి ఆమె రుణం తీర్చుకుంటామని అన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ జక్కుల భిక్షమయ్య,పీఏసీఎస్ వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మీ,మార్కెట్ డైరెక్టర్ వంగూరి మల్లేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓడపల్లి వెంకటేష్,రైతు కో ఆర్డినేటర్ పురుగుల మచ్చగిరి నాయకులు కునగళ్ల గణేష్,మంగమ్మ,లింగస్వామి,లింగయ్య,యూత్ నాయకులు వంగూరి అనిల్,వెలిమినేటి నాగరాజు,పురుగుల లింగస్వామి,కారుపోతుల సాయికుమార్,పురుగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు 100పాల క్యాన్ల పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో పాల క్యాన్ల దాత జనగాం వెంకట పాపిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొల్లూరు గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం లో పాడి రైతులకు 100 పాల క్యాన్ల ను అందజేశారు .ఈ కార్యక్రమంలో చైర్మన్ దారా సురేష్ ,డైరెక్టర్లు గాజుల సత్తయ్య, గంగరాజు రామకృష్ణ, కోటగిరి వెంకటేష్ ,అచ్చి నీ బిక్షపతి, ప్రశాంత్ ,సాంబులు, కమలమ్మ, కొమురమ్మ, శ్రీను బి ఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గాజుల చంద్రయ్య ,గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మధు, మండల యూత్ అధ్యక్షుడు కృష్ణ ,కట్కూరి గోపి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలి

-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ సామేల్

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేసేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కొత్తమండలాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నందున మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేల్ డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరు ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిన నాడే మోత్కూరు పంచాయతీ సమితిగా, తాలూకా కేంద్రంగా ఉందని, మాజీ మంత్రి పురుషోత్తంరెడ్డి లాంటి హేమాహేమీలే మోత్కూరు పంచాయతీ సమితి ప్రెసిడెంట్లుగా పని చేశారని, ఇరిగేషన్, ఆర్అండ్ బీ శాఖలకు కూడా డివిజన్ కేంద్రంగా ఉందని తెలిపారు. మోత్కూర్ లో సబ్ రిజిస్ట్రార్, మార్కెట్, రవాణా సదుపాయం, చుట్టూ బిక్కేరు వాగు, మూసీనదులతో నీటి వసతి లాంటి అన్ని రకాలుగా వసతులు ఉన్నాయన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో రామన్నపేట రద్దయినప్పుడు మోత్కూరు నియోజకవర్గం అయ్యేందుకు అన్ని అవకాశాలు ఉన్నా అన్యాయం జరిగిందని, ఇప్పుడు డివిజన్ ఏర్పాటులో అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని, మోత్కూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటైతే భవిష్యత్ లో నియోజకవర్గం కూడా అవుతుందన్నారు. రెవెన్యూ డివిజన్ సాధన కోసం త్వరలోనే అన్ని రాజకీయ పక్షాలు, కుల సంఘాలు, ఉద్యోగులు, మేధావులతో మోత్కూరులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తానని, ఆ ప్రాంత ప్రజలు డివిజన్ సాధన కోసం ఉద్యమించాలని కోరారు. ఆయన వెంట అడ్డగూడూరు మాజీ సర్పంచ్ కూరాకుల యాదగిరి, కూరెళ్ల ఉప్పలయ్య ఉన్నారు.

రూ.10వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని దుప్పల్లిలో పలుసం ముత్తయ్య ఇటీవల మృతిచెందాడు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ వారిని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి పద్మ అనంత రెడ్డి, తుమ్మల యుగేందర్ రెడ్డి,పాశం సత్తి రెడ్డి,పబ్బు శ్రీనివాస్, గుండు దానయ్య తదితరులు పాల్గొన్నారు.